నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
మంగళవారం | 07 మే 2024 | www.navatelangana.com

శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి హరీష్ రావు



నవతెలంగాణ-మిరుదొడ్డి

దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ కుటుంబాన్ని మాజీ మంత్రి హరిష్ రావు పరా మర్శిం చారు. శంకర్ తండ్రి పెద్దలింగని రాజయ్య మరణించిన సమాచారం తెలుసు కొని హరీశ్‌రావు లింగుపల్లి కి వచ్చి రాజయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ ఎంపి అభ్యర్థి వెంకట్రామ్ రెడ్డి, ఎస్సీ,ఎస్టి కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ళ శ్రీనివాస్, బీఆర్ ఎస్ నాయకులు మనోహర్ రావు,రాధక్రిష్ణశర్మ,మదాసు శ్రీ నివాస్, మట్టి మనిషి ఫౌండేషన్ చైర్మన్ కుడుదుల పరశురాం, మండల వైస్ యంపిపి రాజులు, పంజాల శ్రీనివాస్ గౌడ్ రాజ మహేందర్ రెడ్డి బాబు రెడ్డి సూకురి లింగం తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద వాసవి క్లబ్ అధ్యక్షతన జగ్గయ్య శేఖర్, ఆధ్వర్యంలో సుమారు 200 మందికి అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోలి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నూతనగా ఏర్పడిన వాసవి క్లబ్ తరపున ప్రతిరోజు ప్రోగ్రాం చేస్తు న్నారు. రానున్న రోజుల్లో వాసవి క్లబ్ నెంబర్ వన్ స్థానంలో ఉంటుం ది అన్నారు. రానున్న రోజుల్లో గజ్వేల్ వాసవి క్లబ్ అవార్డు రావాలని కోరుకుంటున్నాను అన్నదాన మహాదానం అని, మానవసేవే మాధవసేవాని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిద్ధి నవీన్. గంగిశెట్టి వెంకటేశం. గోలి సంతోష్. కొమురవెల్లి సంపత్. దుంబ కుంట లక్ష్మణ్. గంగిశెట్టి ఉమేష్. కైలాస్ ప్రశాంత్. దోంతుల యాదగిరి. తడుపునూరి కాశీనాథ్ వీరితోపాటు వాసవి క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించండి



నవతెలంగాణ-చేర్యాల

పేద ప్రజల కష్టాలు తెలిసిన భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ కు ఓట్లు వేసి గెలిపించాలని సిఐటియు హమాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ కోరారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని కూరగాయల మార్కెట్, మటన్ మార్కెట్,అంగడి బజారులో ఉన్న వివిధ దుకాణాలలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ జహంగీర్ గత 30 సంవత్సరాల నుండి అన్ని రంగాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు చేశారని, జహంగీర్ ను గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే సమస్యల పరిష్కారానికి కషి చేస్తారని తెలిపారు. ప్రచారంలో ఇప్పకాయల శోభ, రాళ్లబండి భాస్కర్, బోయిని మల్లేశం,రాళ్లబండి చందు,అజ్గర్,నూర్జీ తదితరులు పాల్గొన్నారు.

క్వారీ గుంతలో స్నానానికి వెళ్లి యువకుడి మృతి



నవతెలంగాణ-కోహిర్

స్నానానికి క్వారీ గుంతలోకి వెళ్లిన ఓ యువకుడు నీట మునిగి మృతి చెందాడు. ఈ ఘటన కోహిర్ మండల పరిధిలోని కొత్తూరుడి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎలబంటి వినోద్ కుమార్ వాక్సిన్ యూనివర్సిటీలో వర్కర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం రోజున తన స్నేహితులతో కలిసి కొత్తూరు డి గ్రామ శివారులో పార్టీ చేసుకున్నారు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో పక్కనే ఉన్న ఎల్అండ్‌టీ క్వారీ గుంతలో స్నానానికి వెళ్లగా.. ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టగా.. సోమవారం మధ్యాహ్నం మృతదేహం లభ్యమైంది. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్సై కృష్ణయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ



నవ తెలంగాణ - దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్ లోని శ్రీ గణేష్ ఆగ్రో కెమికల్ ఫర్టిలైజర్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు మజ్జిగను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం గంప రవి గుప్తా మాట్లాడుతూ భానుని ప్రతాపానికి ప్రజలు ఇబ్బందులు పడడం చూడలేక ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. మే ఒకటో తేదీ నుంచి భానుని ప్రతాపం తీవ్రంగా చూపడం మూలంగా కొంతమంది మహిళలు చిన్నపిల్లలు మా దుకాణం పక్కన సొమ్మసిల్లి పడిపోవడం బాధాకరం అనిపించిందన్నారు. దౌల్తాబాద్ మండలంలో ఎప్పుడు నమోదు కానంత ఉష్ణోగ్రతలు నమోదు కావడం మూలంగా ప్రజలు తీవ్రమైన అవస్థలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ తాజా మాజీ వార్డు సభ్యులు మాదంశెట్టి నరేష్ గుప్తాతో పాటు వెంకటేష్, సంతోష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లోకి పలువురి చేరిక



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మండలం రఘోత్తంపల్లి మాజీ సర్పంచ్ కడుదూరి భూపతిరెడ్డి తో పాటు మరో 20 మంది బీఆర్ఎస్ నాయకులు సోమవారం కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లోకి చేరారు.సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్, మండల అధ్యక్షులు నర్మెట యేసు,రెడ్డి,కొంగర రవి,ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గడిల జనార్దన్ రెడ్డి,నాయకులు మంద శ్రీనివాస్ ముదిరాజ్,సాయి తేజ గౌడ్,దేవేందర్,మంద చంద్ర సాగర్,శ్రీనివాస్ గౌడ్, దయాకర్ రెడ్డి, అశోక్ గౌడ్,అనంతుల రాజులు,తుమ్మ శంకర్ పలువురున్నారు.

కరీంనగర్ పార్లమెంటులో కాంగ్రెస్ దే విజయం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాంద్రాల దాము, మాజీ ఎంపీటీసీ బైరగోని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోవారం ఇంటింటా ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ తోనే అభివద్ధి సాధ్యమవుతుందని అన్నారు. 6 గ్యారంటీలలో 5 గ్యారెంటీలు అద్భుతంగా అమలవుతున్నాయని, రాబోవు ఆగస్టులో రెండు లక్షల రుణమాఫీ కూడా చేసుకుందామని అన్నారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజవీర్, నిర్మల రవీందర్, కనుకయ్య, వెంకటమల్లు, బిక్షపతి, సంపత్, కూమార్, బాలయ్య తిరుపతి, రామచంద్రం, కొండల్, మల్లేష్, అనిల్, తదితరులు, పాల్గొన్నారు.

నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలి



నవతెలంగాణ-తొగుట

బహుజన బిడ్డ నీలం మధు ముదిరాజ్ ను భారీ మెజారిటీ తో గెలిపంచాలని కాంగ్రెస్ పార్టీ మండ ల ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్ కోరారు. సోమవారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామం లో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలో మన మెదక్ అభ్యర్థిగా మన బీసీ బిడ్డ కి టికెట్ ఇవ్వడం సంతోషకరమన్నారు. హస్తం గుర్తుకు ఓటేసి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యకుడు మిద్దె సంతోష్, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు బెజ్జనబోయిన ప్రవీణ్, సీనియర్ నాయకులు పంది రాజు, రాములు, షాపి, ప్రశాంత్ సాజిద్, రాజశేఖర్, బాలకష్ణ తదితరుల పాల్గొన్నారు.

నాలుగవ వార్డులో బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డులో సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మరాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కోసం వార్డులో తిరుగుతూ ప్రచారం చేశారు. వార్డులోని ప్రజలకు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఎంపీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని వైస్ చైర్మన్ రాజీవ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు మహమ్మద్ గౌస్, కొట్టె గణేష్, హరీష్, నవీన్,మల్లయ్య, కొట్టె ప్రభాకర్, చింటు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేటలో మాజీ కౌన్సిలర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జోగిపేట

జోగుపేట మాజీ కౌన్సిలర్ గొల్ల శరత్ బాబు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహిం చారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల మధు, రవి, జి. మల్లేశం, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, సైలాన్, పోచయ్య, చింటూ, రమేష్ తదితరు పాల్గొన్నారు.

దేశ సంరక్షణకే కాంగ్రెస్‌కు మద్దతు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు
- రాజ్యాంగాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలి : ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్



నవతెలంగాణ-జహీరాబాద్

దేశ సంరక్షణను కాపాడేందుకే ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించినట్టు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. స్థానిక భీమ్ భవన్ కళ్యాణ మండపంలో సోమవారం జరిగిన సీపీఐ(ఎం) జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశానికి ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. పదేండ్ల పాలనలో దేశం ప్రమాదకర స్థితికి చేరుకున్నదన్నారు. దీన్ని రక్షించుకునేందుకే ఇండియా కూటమి ఏర్పడిందన్నారు. నాడు కూడా కాంగ్రెస్ పార్టీ మద్దతులో యూపీఏ వన్ కూటమిలో అనేక కార్మిక సంరక్షణ చట్టాలను తీసుకురావడం జరిగిందన్నారు. దేశంలో ఉన్న లౌకికవాదం మార్పు కోసం మతతత్వ శక్తులు ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నాయ న్నారు. ఆ ప్రయత్నాలను ప్రతీ ఒక్కరూ తిప్పికొట్టాలన్నారు. బీజేపీ పుట్టకముందే 1925లోనే భారతదేశంలో రాముడికి భగవంతుడిలా ప్రార్థనలు చేసే సప్రదాయం ఉందన్నారు. చివరికి నాథూరామ్ గాడ్సే మహాత్మా గాంధీని హత్య చేసినప్పుడు కూడా హే రామ్.. హే రామ్ అంటూ తన చివరి శ్వాసను విడిచినట్టు చరిత్ర చెబుతుందన్నారు. నేడు కేవలం ప్రజల మధ్య చిచ్చుపెట్టి తమ రాజకీయ పబ్బంలో గడుపుకునేందుకు బీజేపీ కుటిల ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. బీజేపీ పదేండ్ల పాలనలో 90శాతం శ్రమజీవుల శ్రమను కేవలం 10 శాతం మంది ధనవంతులకు ముట్టజెప్పడంతో నేడు భారతదేశ ఆర్థిక పరిస్థితి కూడా దినదిన గండంగా మారిందన్నారు. పెట్టుబడిదారీ వర్గాలకు లాభం చేకూర్చి వారి వద్ద నుంచి ఎలక్ట్రోల్ బ్రాండ్ల పద్ధతిలో పెద్ద మొత్తంలో బీజేపీ చందాలు వసూలు చేసిందని ఆరోపించారు. ఆ చందాలను నేడు ప్రజలకు పంపిణీ చేసి ఓట్లు దండుకునేందుకు చేస్తున్న కుట్రను ప్రతీ ఒక్కరు తిప్పి కొట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు దేశంలో రక్షణ లేకుండా పోతుందని ఇది మంచి పరిణామం కాదన్నారు. ఎంపీ సురేష్ షట్కార్ మాట్లాడుతూ.. ఎల్లవేళలా నిరుపేద పక్షాల, కార్మికుల కర్షకుల సంక్షేమం కోసం పోరాడే పార్టీ సీపీఐ(ఎం).. గతంలో కూడా పార్లమెంటులో రాజ్యసభలో అనేక బిల్లులపై నిరంతరంగా పోరాడిందన్నారు. ఉమ్మడి జిల్లాలో కార్మికుల సంక్షేమం కోసం నిరంతర పోరాటాలు చేసి మెరుగైన వేతనాలు ఇప్పించిన ఘనత చుక్కా రాములుకే దక్కుతుందన్నారు. సంగారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్, కామారెడ్డి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శులు జయరాజ్, మూర్తి రామ్, మహ్మద ఖలీల్, సురేష్ కొండ, వెంకట్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు బి.మల్లేశం, సాయిలు, రామచందర్‌లు మాట్లాడుతూ.. కార్మికుల కర్షకుల సంక్షేమం కోసం భారతదేశ స్థిరత్వాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీకి ప్రతీ ఒక్కరు ఓటు వేసి గెలిపించాలన్నారు. అనంతరం సభ వేదికపై ఉన్న నాయకుల ఒదరూ ఐక్యవేదికను చాటారు. ఈ సమావేశంలో మాజీ టీఎస్ఐడీసీ తన్వీర్, మున్సిపల్ మాజీ చైర్మెన్ మహంకాళి సుభాష్ గుప్తా, అనుబంధ సంఘాల నాయకులు మహిపాల్, కనకా రెడ్డి, నరసయ్య, మహమ్మద్ సలీం, సాయిలు, ప్రభాకర్ సాగర్, చంద్రశేఖర్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



'కారు గుర్తుకే మా ఓటు'

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కుందనవానిపల్లి గ్రామం లో బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గెలిపించాలని కోరుతూ నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేస్తామని అంటున్నారని అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు పోతుంది అని రైతులు ఏ విధంగా భయపడ్డారో, వారు రాగానే కరెంటు కోతలు వచ్చాయని తెలియజేశారు. కాంగ్రెస్ అంటేనే రైతు వ్యతిరేకి ప్రభుత్వమని అన్నారు. ఇక బిజెపి రాముడు భీముడు అంటూ కుల మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తుందని, వారి గారడి మాటలు నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని విమర్శించారు. బండి సంజయ్ సెంటిమెంటు రాజకీయాల పని అయిపో యిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏలేటి మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు చిట్యాల సంపత్, మాజీ సర్పంచ్ ఏలేటి నిర్మల, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల సంపత్, సీనియర్ నాయకులు కుందేన నంబయ్య, మెడిచెలిమి భాస్కర్, రాయికుంట రాజు, వెల్దండి కనకయ్య, రాయికుంట రామయ్య, నోముల దామోదర్ రెడ్డి, మొసర్ల లింగారెడ్డి, గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుందేన వంశీ, యూత్ నాయకులు మొసర్ల మహేందర్ రెడ్డి, రాయికుంట సతీష్, కుమార్, పొన్నాల గణేష్, సంతోష్,మల్లిఖార్జున్ తదితరులు, పాల్గొన్నారు.

పిచ్చి కుక్క స్వైరవిహారం..

- తీవ్రంగా గాయపడ్డ ఆరుగురు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మీనగర్‌లో పిచ్చికుక్క స్వైరవిహారం చేసి ఆరుగురిని గాయపరిచింది. సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో అటుగా వెళుతున్న పావని, లక్ష్మి, సింహాచలం, శ్రీనివాస్‌రావు తదితరులపై పిచ్చికుక్క దాడి చేసి గాయపరిచింది. స్థానికులు అప్రమత్తమై కుక్కను ఎదురిం చడంతో పారిపోయింది. స్థానికులు మున్సిపల్ కార్యాల యంలో ఈ ఘటన పై అధికారులకు పిర్యాదు చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ రాధిక చికిత్స అందించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. వీధి కుక్కలు ఎవరిపై ఎప్పుడూ దాడి చేస్తాయో తెలియని అయోమయం పరిస్థితి ఉన్నదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గీతం సంస్కృతిని సుసంపన్నం చేయండి

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతం హైదరాబాద్ ప్రాంగణ సంస్కృతిని సుసంపన్నం చేయడంలో విద్యార్థులు, విద్యార్థి బృంద సభ్యుల విశిష్ట సహకారాన్ని గీతం క్యాంపస్ బెస్ట్ డీన్ డాక్టర్ బాల్ కుమార్ గురునాథ్ మూర్తి ప్రశంసించారు. ఆ దిశగా మిగిలిన విద్యార్థులు కూడా సాగాలని పిలుపునిచ్చారు. పాఠ్యేతర కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, విశేష సేవలు అందించిన విద్యార్థులు, విద్యార్థి బృందాలను గీతమ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ సోమవారం 'ఏస్. అవార్డులు - 2024'లతో సత్కరించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాల్‌కుమార్ స్టూడెంట్ లైఫ్ డైరెక్టర్ డాక్టర్ రీమా చౌదరితో కలిసి ఏస్ అవార్డులను ప్రదానం చేశారు. వివిధ అవార్డు కేటగిరీలలో దాదాపు 800 పైగా దరఖాస్తులు తమకు అందాయని, అందులో అత్యుత్తమమైన వాటిని ఎంపికచేసి సత్కరిస్తున్నట్టు వారు తెలిపారు. పాఠ్యేతర కార్యకలాపాల పరివర్తన ప్రభావాన్ని ఈ సందర్భంగా వారు నొక్కి చెప్పారు. ఈ అవార్డు కోసం నామినేట్ అయిన వారిని, అవార్డు గ్రహీతలను వారు అభినందించారు.ఈ వేడుకలో కళాకృతికి అత్యంత చురుకైన విద్యార్థి క్లబ్, బెస్ట్ మార్కెటింగ్ అండ్ సోషల్ మీడియా క్యాంపెయిన్, ఈ యేటి అత్యుత్తము స్టూడెంట్ లైఫ్ క్లబ్ అవార్డులను ఇచ్చి సత్కరించారు. అలాగే కోగన్ కి బెస్ట్ ఎగ్జిక్యూటివ్ బోర్డు, పయనీర్స్ క్లబ్ కు డాక్యుమెంటేషన్లో ఎక్సలెన్స్ అవార్డు, ప్రీతిక శివకుమార్ కు ఆల్ రౌండర్ ఆఫ్ ది ఇయర్, ఆదిత్య వర్ధన రావ్ కు అత్యుత్తము అచీవర్ ఆఫ్ ది ఇయర్, గీతం మోడల్ యునైటెడ్ నేషన్స్ (జీఎంయూ ఎన్)కు అత్యంత ఇష్టమైన స్టూడెంట్ లైఫ్ అవార్డు, ఇలా పలు కేటగిరీలలో అవార్డులు ఇచ్చి సత్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులందరినీ అలరించాయి. గీతం ప్రాంగణంలో నిర్వహించిన వివిధ కార్యకలాపాల సమాహారంగా ఓ వీడియోను ప్రదర్శించారు.తొలుత, డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ అసిస్టెంట్ డైరెక్టర్ జియో సిరిల్ పాడిపర వార్షిక నివేదికను సమర్పించగా, చివరగా సీనియర్ మేనేజర్ సియాలి బసు వందన సమర్పణ చేశారు. రాహుల్ మండల్, వికాస్ సమన్వయంతో సాగిన ఏస్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం అంతా చప్పట్లతో మార్మోగి, అవార్డ్ గ్రహీతలను ప్రశంసించి, మరింత ప్రోత్సహించేలా సాగింది. ఏస్ అవార్డులు గీతం హైదరాబాద్ ప్రాంగణంలోని విద్యార్థుల అసాధారణ ప్రతిభ, అంకితభావాన్ని ఎత్తి చూసేలా, చక్కటి వ్యక్తులను రూపొందించడంలో పాఠ్యేతర కార్యకలాపాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పేలా సాగింది.

మంచి నీటి సమస్య పరిష్కరించకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం

- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

మంచి నీటి సమస్య పరిష్కరించకుంటే కలెక్టరేట్ ముట్ట డిస్తామని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క రోజు కూడా ప్రజలకు మంచినీటి సమస్య రాలేదన్నారు. ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్ పెట్టి సింగూర్ నుం చి సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించామన్నారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నుంచి నీటి సరఫరా అస్తవ్యస్తంగా తయారయిందని మండిపడ్డారు. గడిచిన మూడ్రోజుల నుంచి సంగారెడ్డి నియోజకవర్గంలో మంచినీళ్ల సమస్య ఏర్పడిం దన్నారు. సంగారెడ్డి, సదాశివపేట పట్టణాల ప్రజలు మంచి నీళ్లు లేక దాహార్తితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశా రు. మిషన్ భగీరథ పథకం ద్వారా సింగూర్ నుంచి వచ్చే నీటిని రాకుండా చేస్తున్నా రన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ నీటి సమస్య విషయంలో చూపిస్తున్న నిర్లక్ష్యమే ఈ దుస్థితికి కారణమన్నారు. నేటి(మంగళవారం) ఉదయం 10 గంటల లోపు నియోజకవర్గంలో మంచినీటి సమస్య పరిష్కారం కాకుంటే నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులతో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

కాంగ్రెస్‌తోనే గ్రామీణ ప్రాంతాలభివృద్ధి



నవతెలంగాణ-కల్హేర్

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షెట్కర్, డీసీసీబీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్హేర్ మండలంలోని మీర్ఖాన్‌పేట గ్రామంలో ఆదివారం రాత్రి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బీఆంఎస్ నాయకులు కార్యకర్తలు సుమారు 10 కుటుంబాలు 50 మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లోకి చేరారు. ఈ సందర్భంగా నగేష్ సెట్కార్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేండ్లుగా తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన కొనసాగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన కొనసాగుతుందని.. కాబట్టి కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం, కల్హేర్ మండల పార్టీ అధ్యక్షులు పోచయ్య, నిజాంపేట్ మండల పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్, వెంకటేశం సేట్, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు మాణిక్యం, బేకరీ జైలు, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

కనువిందుగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన 1984-85 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. చాలా ఏండ్ల తర్వాత అందరూ ఒకరినొకరికి కలుసు కోవడంతో భావోద్వేగానికి గురయ్యారు. నాటి గురువులు వెంకట్ రెడ్డి, దత్తాత్రి, ఉస్మాన్, ప్రభాకర్ చారి, జి.రాములు, సరోజినీ, పుష్పావతి, దశరథ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ.. 40ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం చేసి.. నూతన వస్త్రాలతో తమను సత్కరించి నూతన ఉత్సాహాన్ని నింపిన విద్యార్థులందరికీ తమ ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. తమను మర్చిపోకుండా సమ్మేళనాకి చేసి సన్మానించడం సంతోషకరంగా ఉన్నదన్నారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ.. తాము ఈరోజు సమాజంలో ఈ స్థాయిలో స్థిరపడి స్థిరపడ్డామంటే దానికి గురువుల ఆశీర్వచనమే కారణమన్నారు. 40 ఏండ్ల తర్వాత కలవడంతో.. వారి ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీనివాస్ జోషి, అశోక్ కుమార్, శ్రీనివాస్, చంద్రశేఖర్, ప్రభావతి, నర్మదా, సుధారాణి, ప్రవీణ, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్‌తో మెరుగైన సేవలు



నవతెలంగాణ-జహీరాబాద్

రోగులకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంతో క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశపెట్టినట్టు సపోర్టింగ్ ఇంజనీరింగ్ సహాయకురాలు డాక్టర్ శృతి అన్నారు. స్థానిక కమ్యూనిటీ వైద్యశాలలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ కుమార్, ఆర్ఎంఓ నాగరాజు పాటిల్‌లతో కలసి క్యూఆర్ కోడ్ విధానంను సోమవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చిన రోగులు గంటల తరబడి క్యూ లైన్‌లో నిలబడి ఓపి చిట్టీలను తీసుకోవాల్సి ఉండేదన్నారు. ఆ విధానాన్ని స్వస్తి పలికేందుకు క్యూఆర్ కోడ్‌ను అమలులోకి తీసుకువచ్చినట్టు చెప్పారు. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి వివరాలను నింపిన వెంటనే ఒక నెంబర్ వస్తుందని.. ఆ నెంబర్‌ను ఆపరేటర్‌కు చెబితే తక్షణమే ఓపీ చిట్టీ లభిస్తుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని రోగులకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రవేశపెట్టినట్టు చెప్పారు. ఈ సదవకాశాన్ని ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైద్యశాల సూపరింటెండెంట్ శ్రీధర్ కుమార్ మాట్లాడుతూ.. స్మార్ట్‌ఫోన్ ఉన్న వారు క్యూఆర్ కోడ్‌ను వినియోగించుకోవాలని.. లేనివారు పాత పద్ధతిలో కూడా ఆధార్ కార్డు నెంబర్ చెప్పి ఓపి స్లిప్పులు పొందవచ్చన్నారు.

ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి



నవతెలంగాణ-కొండాపూర్

ఉపాధి హామీ కూలీలకు సమ్మర్ అలవెన్స్‌లు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో తెర్పోల్ గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాల్లో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ.. మండుటెండలో పనిచేస్తున్న కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని, ప్రతి కూలీకి రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. భూమి లేని పేదలకు రైతు భరోసా మాదిరిగా కూలీ భరోసా ప్రతీయేడాది రూ.50,000 ఇవ్వాలన్నారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీని నిర్వీర్యం చేయడం కోసం శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. ఉపాధి హామీ నిర్వీర్యం అయితే పేదల నోటికాడి కూడు లాక్కోవడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టం పనిచేసిన 15 రోజుల్లో కూలీ డబ్బులు ఇవ్వాలని చెబితే 2 నెలలైనా ఎందుకు డబ్బులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీళ్ల కచ్చితంగా ఉంచాలని పని ప్రదేశంలో దెబ్బలు తగిలితే మట్టిని పూసుకోవాల్సి వస్తుందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి రూ.800కు పెంచాలని, ఏడాదిలో 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి కే.రాజయ్య మాట్లాడుతూ.. ఉపాధి హామీలో జియో ట్యాగింగ్ వ్యవస్థను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, హనుమంతు అశోక్ రాములు, వినోద, సుగుణమ్మ, కిష్టయ్య, రాజు, మానయ్య తదితరులు పాల్గొన్నారు.

నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-సదాశివపేట

ఇండియా కూటమి బలపర్చిన మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని సోమవారం జరిగిన సీపీఐ కార్యవర్గ సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.తాజుద్దీన్ షఫీ, పట్టణ కార్యదర్శి వినోద మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ అధికారం చేపట్టి పదేండ్లు అవుతున్నా.. ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. మతోన్మాదం పెరిగిపోయిందని, నిరుద్యోగం మరింత ఎక్కువైపోయిందని ఆరోపించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన మోడీ.. అందుకు భిన్నంగా ఉన్న ఉద్యోగాలను కూడా ఊడగొట్టారన్నారు. యూపీ, బీహార్ లాంటి రాష్ట్రాల్లో మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీల పైన నిత్యం ఏదో ఒక సాకుతో దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. దేశాన్ని మతాల, కులాల వారిగా విభజించి పాలించాలని బీజేపీ కుట్ర చేస్తున్నదన్నారు. మనువాద రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకోవడమే బీజేపీ లక్ష్యమని ఆరోపించారు. బీజేపీ వల్ల దేశం, ప్రజాస్వామ్యం చాలా ప్రమాదంలో ఉందని.. దాన్నిఇ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. అందుకోసమే కూటమి బలపర్చిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పూలమ్మ, లక్ష్మీ, రాజమ్మ బి పాషా, వహీదా, రహిమా, సీమ, లక్ష్మి, పోచయ్య, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

కాటా ఇంటికి ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి



నవతెలంగాణ-రామచంద్రాపురం

ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ మరియు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సోమవారం రామచంద్రాపురం పట్టణంలో గల పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ నివాసానికి విచ్చేశారు. మెదక్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు చర్చించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులను కాట శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. పట్టణంలోని 10, 11 వార్డుల్లో మున్సిపల్ మాజీ చైర్మెన్ తంజీమ్, మాజీ పట్టణాధ్యక్షులు యాకుబ్, మోహిఉద్దీన్‌లతో కలిసి సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌ను గెలిపించుకోవడం ద్వారా ఎమ్మెల్యే నిధులతో పాటు ఎంపీ నిధులను తెచ్చుకొని రెట్టింపు వేగంతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, బండి మోహన్,వార్డ్ అధ్యక్షులు తులసి దాస్ గుప్తా, వెంకట్ సాగర్, నాయకులు గయుబు, లక్కీ శ్రీనివాస్, ఆర్ సుభాష్, మొహమ్మద్ అలీ, అలీం, హశం, ప్రభు, ఇబ్రహీం, విశవేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



స్టేట్ ర్యాంకర్లను సన్మానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-సదాశివపేట

ఇంటర్‌లో స్టేట్ మరియు పట్టణ ర్యాంకులు సాధించిన ఉజ్వల జూనియర్ కళాశాల విద్యార్థులను స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సోమవారం సన్మానించారు. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించారు. బైపీసీ ఫస్ట్ ఇయర్‌లో స్టేట్ నాలుగో ర్యాంకు(435 మార్కులు) సాధించిన విద్యార్థిని నేహా ఫిర్దోస్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మెడిసిన్ చదివి పేద ప్రజలకు సేవ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ర్యాంకులు సాధించిన విద్యార్థులందరూ ఇదే స్ఫూర్తిని, పట్టుదలను కొనసాగిస్తూ రాబోయే పోటీ పరీక్షల్లో మంచి ప్రతిభను కనబర్చాలన్నారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించి వారి తల్లిదండ్రులకు, సదాశివపేట మంచి పేరును తీసుకురావాలన్నారు. ఉజ్వల కళాశాల యాజమాన్య బృందాన్ని అధ్యాపకులను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్, కరస్పాండెంట్ పోల వెంకటేశం, డైరెక్టర్లు రఘు వర్ధన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, ముద్ద నాగనాథులు పాల్గొన్నారు.

బైపీసీ, ఎంపీసీ గ్రూపుల్లో అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-జహీరాబాద్

బూచినెల్లి గ్రామ పరిధిలో గల అల్గోల్ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల కళాశాలలో బైపీసీ, ఎంపీసీ గ్రూపుల్లో విద్యను అభ్యసించేందుకు పదో తరగతి పాస్ అయిన విద్యార్థినీలు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ రేచల్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 8వ నుంచి 25వరకు కళాశాలకు వచ్చి నేరుగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ సదవకాశాన్ని విద్యార్థినీలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



జహంగీర్‌ను గెలిపించాలని సంగారెడ్డి నాయకుల ప్రచారం

నవతెలంగాణ-సంగారెడ్డి

భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లింగంపల్లి ఆవాస గ్రామమైన పుల్లగూడ గ్రామంలో సంగారెడ్డి సీపీఐ(ఎం) నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) ఈ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి సీపీఐ(ఎం) నాయకులు పి.అశోక్, ఎం.రమేష్, లింగంపల్లి గ్రామ నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు.



అందూర్‌లో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని అందూర్ గ్రామంలో మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్‌రామ్‌రెడ్డికి మద్దతుగా పార్టీ శ్రేణులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దశబ్ద కాలంగా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ కూలీలను కలిసి.. పనులు చేపట్టి వినూత్నంగా ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చేర్మెన్ కుంచాల ప్రభాకర్, మాజీ సర్పంచులు సరితా సురేందర్ గౌడ్, కాజీపల్లి చిట్ల సత్యనారాయణ, ఖదీర్, సత్యనారాయణ, శెట్టి శివరాజ్, ఆంజనేయులు, నాయకులు మాధారం గణేష్, ఇంతియాజ్, ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నాయికోటి రాజేష్ బృందం పాల్గొన్నారు

తుర్కవాడగామ దళిత కాలనీలో తీవ్ర నీటి ఎద్దడి

నవతెలంగాణ-కంగ్టి

మండలంలోని తుర్కవాడగామ గ్రామ దళిత వాడలో గత నాలుగు రోజులుగా తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్నది. మిషన్ భగీరథ సరఫరా నిలిచిపోయి నాలుగు రోజులు అవుతున్నప్పటికీ ఎవ్వరూ పట్టించుకోవడం లేదని దళిత కాలనీ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మిగతా కాలనీల్లో నీటి సరఫరా పుష్కలంగా ఉన్నప్పటికీ కేవలం తమ కాలనీలో మాత్రమే నీరు రావడం లేదని వాపోతున్నారు. సర్పంచ్ లేకపోవడంతో ఎవరిని అడిగినా.. పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ సెక్రటరీని అడిగితే రేపు, మాపు అంటూ దాటవేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్రమైన ఎండ కావడంతో బోర్లవద్ద నుంచి చిన్నపిల్లలతో సైతం నీళ్లు మొయించాల్సిన దుస్థితి నెలకొన్నదని వాపోయారు. ఎండ తీవ్రతకు తట్టుకోలేక వారు వడదెబ్బ తగిలి జ్వరం బారిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. తాగడానికి సైతం నీళ్ళు దొరకడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. లేని యెడల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-ఝరాసంగం

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండ లంలోని భోజ్యానాయక్ తండా, సిద్దా పూర్ గ్రామస్తులు సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, షేక్ సాలిం, హఫీజ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్, మాజీమంత్రి చంద్రశేఖర్ లు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

పచ్చదనానికి విఘాతం..

పెరుగుతున్న భూతాపం

- దంచి కొడుతున్న ఎండలు
- భవిష్యత్ ప్రమాదానికి ఇది హెచ్చరికే..
- ఇప్పటికైనా పచ్చదనం పై దృష్టి సారించాలి
- ప్రతీ పౌరుడు ముందుకొచ్చి స్వచ్ఛందంగా మొక్కలు నాటాలి

నవతెలంగాణ-జిన్నారం

పెరుగుతున్న భూతాపంతో జనం బెంబేలెత్తి పోతున్నారు. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు పచ్చదనం పరిరక్షణపై జనానికి ఓ రకంగా గట్టిగానే చెప్పి చెప్పకుండానే అల్టిమేటాన్నీ స్తున్నాయి. గడచిన కొన్నేండ్లుగా వరుసగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు.. భవిష్యత్తులో జరగనున్న ఇబ్బందులకు మానవాళికి చూచాయగా సంకేతానందిస్తున్నాయి.

అభివృద్ధి పేరిట ప్రకృతికి విఘాతం కలగడం, పరిశ్రమలు విచ్చల విడిగా విస్తరించడం, రహదారులు ఇతరత్రాల వాటి కోసం ఎంతోకొంత పచ్చదనానికి విఘాతం కలగడం లాంటివి భూతాపం పెరగడానికి కారణాలంటూ పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఓజోన్ పొర ఇబ్బందులు, గ్రీన్ హౌస్ ఎఫెక్ట్, ప్రపంచవ్యాప్తంగా పరిశ్రమల పేరిట విచ్చలవిడిగా కాలుష్యం వెదజల్లడం, పర్యావరణ పరిరక్షణ, గ్లోబల్ వార్మింగ్ లాంటి అంశాలపై వివిధ సందర్భాల్లో అంతర్జాతీయంగా కుదుర్చుకున్న ఒప్పందాలను, శిఖరాగ్ర సదస్సుల చర్చలను, అధ్యయనాలను ప్రపంచ వ్యాప్తంగా ఏ దేశానికాదేశం అమలు చేయడంలో శీత కన్ను ధోరణినీ అవలంబిస్తుండడం తాజా పరిస్థితికి నిలువుటద్దం పడుతుందంటూ పలువురు పర్యావరణవేత్తలు తమ అధ్యయనాల్లో సూచిస్తున్నారు. విశ్వ మానవ సమాజ గమనంలో ప్రాంతం ఏదైనా ప్రదేశం ఎక్కడైనా కారణాలు ఏవైనప్పటికీ (అభివృద్ధి, పారిశ్రామికీకరణ, పట్టణ విస్తరణ, రోడ్ల విస్తరణ) అడవుల విస్తీర్ణం రోజురోజుకు కుచించుకపోవడం ఒకింత పర్యావరణ సమతుల్యంలో తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తోందని పలు విశ్లేషణలు వెల్లడిస్తు న్నాయి. మన దేశానికి సంబంధించిన ప్రధాన నగరాలైన ఉష్ణోగ్రతల తీరు గమనిస్తే 40 నుంచి 50 డిగ్రీల మధ్యన నమోదు కావడం ఒకరకంగా మనమందరం ఆలోచించాల్సిందే. లక్నో, డిల్లీ ,ఆగ్రా, కోట, నాగపూర్, హైదరాబాద్, పూనే, అహమ్మద్ నగర్, నాసిక్, పూనే, బెంగుళూరు, చెన్నై,రాజ్ కోట్ లాంటి నగరాలతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఈ సీజన్లో ఉష్ణోగ్రతలు రోజురోజుకు మరింతగా పెరిగిపోతున్నాయనడానికి రికార్డు అవుతున్న ఉష్ణోగ్రతలే అద్దం పడుతున్నాయని పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

చెట్లు పెంచుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

రోజు రోజుకు పెరిగిపోతున్న భూతాపం తగ్గాలంటే పర్యావరణ పరిరక్షణ జరగాలన్నా మొక్కలు పెంచాల్సిందే.. పచ్చదనాన్ని పరిరక్షించాల్సిందేనంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు. చెట్లను పెంచడం, పచ్చదనాన్ని పరిరక్షించడం, కాలుష్యాన్ని అరికట్టడం, గ్లోబల్ వార్మింగ్ సమస్యను మరింత జటిలం కాకుండా చూడడం, ఓజోన్ లేయర్ ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త పడటం ఇలాంటివన్నీ కూడా ప్రపంచవ్యాప్తంగా మొక్కలు పెంపకం, అడవులను పరిరక్షించడం ఇలాంటి అంశాలపైనే ఆధారపడి ఉన్నదన్నది



జగమెరిగిన సత్యం. గల్లీ ఊరు వాడ వీధి, ప్రాంతం ప్రదేశం దేశం అని తేడా లేకుండా ప్రపంచవ్యాప్తంగా ఉద్యమ స్థాయిలో చెట్ల పెంపకాన్ని చేపట్టాల్సిందే. అందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలి. మనందరికీ దిశా నిర్దేశం చేయాలి. ప్రతీ పౌరుడు, ప్రతీ కుటుంబం తమకు తాముగా స్పందించాలి. పచ్చదనాన్ని ఉద్యమంగా చేపట్టాలి. ప్రకృతి పచ్చదనాన్ని సంరక్షించాలి. ప్రభుత్వాలు చేపట్టే కార్యక్రమాలకు చేయూతను అందించాలి.

ఇకనైనా మేల్కొందాం..

పర్యావరణ సమతుల్యతలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించడం నేపథ్యంగా రోజురోజుకు పెరుగుతున్న భూతాపాన్ని ఇప్పటికిప్పుడు అరికట్ట లేకపోయినా.. భవిష్యత్తులోనైనా ప్రమాదగంటికలు మోగకముందే మేల్కొవాలి. ఆ దిశగా కలిసికట్టుగా పచ్చదనాన్ని పెంపొందించేందుకు నడుం కట్టాల్సిందేనంటూ పలువురు పర్యావరణవేత్తలు, ప్రకృతి ప్రేమికులు ఆకాంక్షిస్తున్నారు.

అదనపు పోలింగ్ సిబ్బందికి నేడు, రేపు శిక్షణ

నవతెలంగాణ-సంగారెడ్డి



ఎన్నికల నిర్వహణ కోసం అదనపు పోలింగ్ సిబ్బందికి ఈనెల 7, 8 తేదీల్లో ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసు కొని ఎన్నికల సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో అదనపు పోలింగ్ సిబ్బందికి ఈనెల 7, 8 తేదీలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగం మాక్ పోలింగ్ నిర్వహణ, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో తరచూ వచ్చే సమస్యలు వాటి పరిష్కార మార్గాలు.. వివి ప్లాట్లు సీలింగ్, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల సీలింగ్ తదితర అంశాలపై ఎన్నికల సిబ్బందికి రెండ్రోజుల శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. శిక్షణను ఎన్నికల సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణా సమయంలో ఏవైనా సందేహాలు వస్తే మాస్టర్ ట్రైనర్లు ట్రేట్కు నర్లను అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా సిబ్బంది పని చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలన్నారు. శిక్షణ కార్యక్రమానికి ఎన్నికల విధులకు నియమించిన అదనపు పోలింగ్ సిబ్బంది తప్పకుండా హాజరుకావాలని ఆదేశించారు.

ఎన్నికల డ్యూటీలో పాల్గొన్న సిబ్బందికి టీఏ, డీఏ చెల్లించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న అంగన్వాడీ, ఆశా వర్కర్లకు టీఏడీఏ చెల్లిం చాలని కలెక్టర్ ఏవో పరమేశ్వరికి సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు మాట్లాడుతూ.. అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న అంగన్వాడీ, ఆశా వర్కర్లు.. ఎన్నికల నిబంధన ప్రకారం బీఎల్ఓ, ఓటర్ స్లిప్పులను గ్రామాల్లో పంచుతూ పనిచేస్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నిక రోజు డ్యూటీలో పాల్గొన్న అంగన్వాడీ, ఆశా వర్కర్లకు డీఏలు చెల్లించలేదని గుర్తు చేశారు. 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో డ్యూటీ చేసిన అంగన్వాడీ, ఆశా వర్కర్లకు డీఏ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జయరాజ్, సుధాకర్, కృష్ణ, దత్తు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కులమతాల పేరుతో సమాజాన్ని చీల్చుతుంది

నవతెలంగాణ-ఝరాసంగం

సమాజాన్ని కులమతాల, దేవుడి పేరుతో సమాజాన్ని చీల్చడమే తప్ప గత పదేండ్ల నుంచి చేసిందేమీ లేదని మాజీ ఎంపీ, జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ అన్నారు. కేంద్రంతో ఒప్పించి ఈ ప్రాంతానికి నిమ్జ్ ప్రాజెక్టు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని పేర్కొన్నారు. గత పాలకులు నిర్వాసితులకు సరైన పరిహారం ఇవ్వకపోవడంతో వారు కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి కల్పించారు. వారితో మాట్లాడి ఒప్పించి సమస్యను పరిష్కరించనున్నామన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేరళ రాష్ట్ర ఎంపీ పిత్ని రాజ్మోహన్ ఉన్నితన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ మాట్లాడుతూ.. ఝరాసంగం అంటేనే మూడు ప్రాంతాల కలయిక అని ఇక్కడికి తెలుగువారితో పాటు కన్నడ మరాఠా ప్రజలు కూడా ఎక్కువ సంఖ్యలో వస్తారని ఇది ప్రాంత విశిష్టతని పేర్కొన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయం, నిమ్జ్, సంగారెడ్డి టు జహీరాబాద్, సంగారెడ్డి టు నాందేడ్ జాతీయ రహదారుల అభివృద్ధి, రైల్వే లైన్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను తప్పకుండా



అమలు చేస్తుందని అందులో భాగంగానే నాలుగు గ్యారెంటీలను ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందని ఆగస్టు 15న రైతులకు రుణమాఫీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఎన్నికలలో బీఆర్ఎస్‌తో తమకు పోటీ లేదని కేవలం బీజేపీతోనే తమకు పోటీ ఉంటుందన్నారు. కాబట్టి కేంద్రంలో కూడా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు. కావున కాంగ్రెస్ పార్టీకి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్, టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ తన్వీర్,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సునీత పాటిల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనమంతరావు పాటిల్, జెడ్పీటీసీ వీసీల, ఎంపీపీ దేవదాస్, నాయకులు ఉదయ్ శంకర్ పాటిల్, నరేష్,హఫీజ్, షఖిల్, గుండప్ప, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం





నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి కౌన్సిలర్ పి. సంతోషా లక్ష్మరెడ్డి సోమవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు మద్దతుగా చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. సకలజనుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం కాలనీలో మహిళలతో కలిసి ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువజన నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, నవీన్‌రెడ్డి, వాసు, సింహాచలం, జైరాం, ఢిల్లీ, వాసు, సాయి, మున్నా ప్రసాద్, మహిళలు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బొల్లారం మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు బీరప్ప బస్తీలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కాలనీలో మహిళలతో కలిసి ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చంద్రారెడ్డి, నర్సింహారాజు, రవీందర్ రెడ్డి, ఆంజనేయులు, ఝాన్సీ, గౌషా, వరలక్ష్మి, రమ, సురేఖ, హసీనా, సుఖన్య హఫీజా, ధన్‌రాజ్, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అబ్జర్వర్ సమక్షంలో సీ.యూల ర్యాండమైజేషన్

నవతెలంగాణ-సంగారెడ్డి

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు నేతృత్వంలో సోమవారం సాధారణ పరిశీలకులు గోపాల్ జి.తివారి సమక్షంలో అదనపు కంట్రోల్ యూనిట్ల ర్యాండమైజేషన్ నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ సమీక్ష సమావేశ మందిరంలో నిర్వహించిన ర్యాండమైజేషన్ ప్రక్రియలో గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి తరపున ప్రతినిధులు హాజరయ్యారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని నారాయణఖేడ్, 24 ,అందోల్ 34, జహీరాబాద్ 29 నియోజకవర్గాలకు అదనంగా అందుబాటులో ఉంచడం జరుగుతోందని కలెక్టర్ వివరించారు. ఈ అదనపు సీ.యూ లు సెక్టోరల్ అధికారుల వద్ద రిజర్వ్‌లో ఉంచడం జరుగుతుందని, పోలింగ్ సమయంలో ఎక్కడైనా ఈవీఎంలలో సాంకేతిక సమస్య తలెత్తితే, నిమిషాల వ్యవధిలోనే సెక్టోరల్ అధికారులు సంబంధిత పోలింగ్ స్టేషన్ కు చేరుకుని తమ వద్ద రిజర్వ్‌లో ఉండే సీ.యూలను సమకూరుస్తారని కలెక్టర్ తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన మీదట సాంకేతిక సమస్యలు ఏర్పడిన సీ.యూల సంఖ్యను బట్టి అదనపు యూనిట్లు కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.



ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు కలెక్టరేట్లోని ఎన్నికల కంట్రోల్ రూమ్ ఎంసిఎంసి సెంటర్ పరిశీలించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన బార్డర్ చెక్ పోస్టుల పనితీరును ఎప్పుడు వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. సి విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1950కి వచ్చే ఫిర్యాదులను నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలన్నారు. ఎస్ఎస్‌టి, విఎస్‌టి, ఎఫ్ ఎస్ టి టీం లో పనితీరును వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, ట్రినీ కలెక్టర్ మనోజ్ గుర్తింపు పొందిన రాజకీయ ప్రతినిధులు, పార్లమెంటు ఎన్నికల లో పోటీలో అభ్యర్థులు, వారి ప్రతినిధులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ మంత్రి చంద్రశేకర్ అన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బిరాధర్ శ్రీనివాస్‌రెడ్డి, కొత్తపల్లి భాస్కర్‌రెడ్డితో కలిసి సోమవారం మిర్జాపూర్ (బి), గంగ్వార్, న్యామతబాద్, ఖలీల్ పూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను గెలిపించాలని.. అప్పుడే ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుందన్నారు. మరోపక్క మెటల్‌కుంట గ్రామ మాజీ ఎంపీటీసీ జగనాథ్ వార్డ్ మెంబర్లతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చంద్రప్ప, మెటల్ కుంట తిరుపతి రెడ్డి, గౌసోద్దీన్, వెంకట్ రెడ్డి, విఠల్, వెంకటేష్, సమేల్, జగనాథ్ రెడ్డి, సమియోద్దీన్, అశ్విన్ పాటిల్, సతీష్, విశ్వనాథ్ తదితరులున్నారు.



మీర్ఖాన్‌పేట్‌లో బీజేపీ ప్రచారం

నవతెలంగాణ-కల్హేర్



పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కల్హేర్ మండలంలోని మీర్ఖాన్‌పేటలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి విజయపాల్ రెడ్డి పర్యటించి.. కమలం గుర్తుకు ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 10 కుటుంబాలు బీజేపీలో చేరారు. విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బి.బి పాటిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్హేర్ మండల యూత్ అధ్యక్షులు పులకంటి సంతోష్, బేతయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మతోన్మాద బీజేపీని ఓడించాలి

నవతెలంగాణ-సదాశివపేట

పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని మండలంలోని ఆత్మకూరు గ్రామంలో కాంగ్రెస్, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మెదక్ పార్లమెంట్ ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా నాయకులు ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ గంగన్న, గ్రామ కాంగ్రెస్ నాయకులు చారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



నవతెలంగాణ-సిద్దిపేట

ఈసారి మెదక్ పార్లమెంట్ పై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని, ఈ ఎన్నికలలో నీలం మధు ముదిరాజ్ గెలుస్తారని 37 వార్డు కౌన్సిలర్ సాకిబాల్ లక్ష్మీ ఆనంద్ అన్నారు. సోమవారం వార్డులో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీలపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి, బి ఆర్ ఎస్ రెండు ఒకటేనని, 10 సంవత్సరాల పాలనలో ఆ పార్టీల నాయకుల తప్ప ప్రజలు ఎవరు కూడా అభివృద్ధి చెందలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్యాదరీ మధు, డిసి నర్సింలు, సాకి శ్రీనివాస్, రాములు, సాకి మల్లేశం, బత్తుల పరుశరాములు, వెల్దుర్తి మధు, తుంటల మధు, దువ్వల మధు, గ్యాదరి కృష్ణ, చైతన్య, బూరుగుల నటరాజ్ , జువ్వన్న ప్రసాద్, మండల దాస్, శేఖర్, హరి, గ్యాధరి బాబు, బుర్కా ప్రసాద్, తండా శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల నిర్వాణకు అన్ని ఏర్పాట్లు

- ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్ మను చౌదరి



నవతెలంగాణ-గజ్వేల్

పార్లమెంటు ఎన్నికల నిర్వాణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు. సోమవారం గజ్వేల్ సమీకృత భవన సముదాయం కేంద్రంలో ఆయన ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కలెక్టర్ ఓటు ఉండగా విధుల నేపథ్యంలో గజ్వేల్‌లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్ ఫెసిలిటీ సెంటర్లో సదుపాయాలను సమకూర్చినట్లు ఆయన చెప్పారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఓ బన్సీలాల్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్, బీజేపీలు అబద్దానికి పుట్టిన కవల పిల్లలు

- 6 గ్యారంటీలు అమలు అయిన గ్రామాలలో ఓట్లు అడగం
- మెదక్ జిల్లాను రద్దు చేసేందుకు ముఖ్యమంత్రి కుట్ర
- ఫేక్ వీడియోలతో గెలవాలని చూస్తున్న బీజేపీ అభ్యర్థి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



నవతెలంగాణ-నర్సాపూర్

బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అబద్దానికి పుట్టిన కవల పిల్లలని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సోమవారం మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డితో కలిసి హరీష్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేసిందని చెప్పడంలో ఎటువంటి అర్థం లేదన్నారు. 6 గ్యారంటీలు అమలు అయిన గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఓట్లు అడగదని అమలు కానీ గ్రామాలలో ఓట్లు అడగొద్దని కాంగ్రెస్ పార్టీకి హరీష్ రావు కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చక తిట్ల పురాణం మొదలుపెట్టాడని విమర్శించారు. ఒక పార్టీ మతం పేరుతో మరో పార్టీ రిజర్వేషన్ల పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ ఓట్లను దండు కోవడం కోసం ప్రయత్నిస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మెదక్ జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారని అటువంటి జిల్లాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. మెదక్ జిల్లాను రద్దు చేసేందుకు ప్రయత్నిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని మెదక్ జిల్లా ప్రజలకు సూచించారు. బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆదాని అంబానీలకు దేశ సంపదను దోచి పెట్టారన్నారు. బిజెపి అభ్యర్థి ఎన్నికల్లో గెలవడం కోసం ఫేక్ వీడియోలు పెట్టాలని ప్రయత్నిస్తున్నారని అటువంటి వీడియోలను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఎన్ని మాయ మాటలు చెప్పినా బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, మున్సిపాల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నహిముద్దీన్, బీఆర్ఎస్ నాయకులు గోపి, చంద్రశేఖర్, బిక్షపతి, సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

8న కేసీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే సునీత రెడ్డి



నవ తెలంగాణ-నర్సాపూర్

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈనెల 8వ తేదీన నర్సాపూర్ లో మాజీ సీఎం కేసీఆర్ కేసీఆర్ రోడ్ షో కార్యక్రమం ఉంటుందని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలో ఆమె, మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ ఈ రోడ్ షో కార్యక్రమం నర్సాపూర్ పట్టణంలో సాయంత్రం 6 గంటలకు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జెడ్పి కోఆప్షన్ మెంబర్ మన్సూర్, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నహీముద్దీన్, జడ్పిటిసి బాబ్యా నాయక్, శివంపేట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, నాయకులు చంద్రశేఖర్, బిక్షపతి, సేనాదిపతి, షేక్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

సారూ.. నన్ను పట్టించుకోరూ..!

- వ్యవసాయశాఖ కార్యాలయంలో ఊడిపోతున్న సూచికబోర్డు



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయ సూచిక బోర్డు "సారూ.. నన్ను పట్టించుకోరూ..!" అనే చందంగా విలపిస్తున్న తీరు కనిపిస్తుంది. గత కొద్దిరోజులుగా మండల వ్యవసాయ శాఖ కార్యాలయానికి ఉన్న బోర్డు ఏ క్షణానైనా ఊడిపోయే పరిస్థితి నెలకొంది. కొద్ది సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన పాత బోర్డు కావడంతో ఒకవైపు పూర్తిగా ఊడిపోయి మరోవైపు క్రిందపడే పరిస్థితి కనిపిస్తుంది. ఇటీవల ఈదురుగాలులు అతిగా వస్తున్నందున అది ఎవరిపైననైనా పడినట్లయితే ప్రమాదం తప్పదని పలువురు చర్చించుకుంటున్నారు. ఇదే దారి గుండా తహశీల్దార్ కార్యాలయానికి, ప్రభుత్వ ఆసుపత్రికి రోజు అధికారులు వెళ్తానే ఉంటారు. అలాగే సామాన్య ప్రజలకు సూచిక బోర్డు కనిపించనట్లయితే సమస్యలు తప్పవని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైన ప్రజలకు అర్థమయ్యే విధంగా నూతన బోర్డును ఏర్పాటు చేయాలని పలువురు కోరుకుంటున్నారు.

బీజేపీలోకి చేరికలు



నవతెలంగాణ-నిజాంపేట

రామాయంపేట, నిజాంపేటలోని నార్లపూర్, లక్ష్మాపూర్, కట్రియల్ నుంచి రామాయంపేట మున్సిపాలిటీలోని యువకులు, మహిళలు బీఆర్ఎస్ నుంచి వార్డు మెంబర్ అముద రాజు, నాయకులు సిద్ధరామి రెడ్డి, నిజాంపేట్ జెడ్‌పీటీసీ, మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్ పంజ. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 300 మంది బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదుగా పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో బీజేపీలోకి చేరారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి, సేవా సుపరిపాలన నీతివంతమైన పరిపాలనతో దేశ ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. మోదీ దేశం కోసం తీసుకున్న 370 ఆర్టికల్, తలాక్, అయోధ్య వంటి నిర్ణయాలు 10ఏళ్ల పాలనలో దేశ ప్రజలకు అందించిన పథకాలు మరోసారి ప్రధాని మోదీ కావటానికి 400 ఎంపీ సీట్లు ఇవ్వటానికి దేశం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం అవినీతి, అప్పుల పాలు చేసి తెలంగాణా ప్రజలను మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలను మోసం చేసిందన్నారు. మెదక్ పార్లమెంట్ ప్రజలు బీజేపీ కమలం పువ్వు గుర్తుకి ఓటు వేసి గెలిపించటానికి సిద్ధం కావాలన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-నార్సింగి

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నార్సింగి మండల కేంద్రంలో ఆదివారం రాత్రి ఇంటింటా ప్రచారం నిర్వహించి కార్నర్ సమావేశాన్ని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ కో కన్వీనర్ సంతోష్ గుప్తా హాజరై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. దేశం కోసం ధర్మం కోసం మరోసారి నరేంద్ర మోడీని ప్రధానిని చేయాలని, పార్లమెంట్ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోదీ పేదల సంక్షేమమే ధ్యేయంగా పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని, మరోసారి మోదీ ప్రధానమంత్రి అయితే అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తూ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ఎన్నం లింగారెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కో కన్వీనర్ గోవింద్, చేగుంట మండల బిజెపి అధ్యక్షుడు భూపాల్, శిర్ల చంద్రశేఖర్, లక్ష్మణ్, నరేష్, నర్సింలు, గురుపాదం, అఖిల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్టే

- ఉమ్మడి మండల జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బిజెపికి వేసినట్టేనని. మద్దూరు ఉమ్మడి మండల జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండల కేంద్రంతో పాటు జాలపల్లి.గ్రామంలో జనగామ జిల్లా డిసిసి అధ్యక్షుడు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, గెలుపు కోసం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో తిరిగి అధికారంలోకి వస్తే దేశాన్ని మోడీ నాశనం చేస్తాడన్నారు. .బడా కార్పొరేట్లకు రుణాలు మాఫీ చేసిన మోడీ రైతులకు రుణాలు మాఫీ చేయలేదని ఆయన తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఎవరిని పట్టించుకున్న పాపాన పోలేదని.అధికారం కోల్పోయాక రైతులపై ప్రేమ కురిపిస్తున్నాడన్నారు. కాంగ్రెస్ పార్టీ 16 ఎంపీ స్థానాలు గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్,దూల్మిట్ట మండల అధ్యక్షుడు కోల సాయిలు, గ్రామ శాఖ అధ్యక్షుడు బందరం సాగర్, వెంకటేష్, కనకాంబరం, లంబ కోమురయ్య ,ఇస్తారి, శ్రీనివాస్, చక్రపాణి, రాజ్ కుమార్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

- రైతు సంక్షేమం కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యం
- నాయకులు నరేష్ ముదిరాజ్



నవతెలంగాణ-మనోహరాబాద్

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే రైతు, పేదల సంక్షేమం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేని పరిస్థితిలో ఉందని కాంగ్రెస్ పార్టీకి ఓటేయవద్దని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డికి ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ కమిటీ అధ్యక్షులు డి. నరేష్‌ముదిరాజ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగ్యానాయక్‌లు కోరారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా కూచారం గ్రామంలో ఇంటింటి ప్రచారంతో పాటు ఉపాధి హామీ కూలీలకు అంబలిని పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలోనే రైతులకు సకాలంలో రైతు బంధు, కళ్యాణలక్ష్మి, నిరుపేదల సంక్షేమ జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మోస పూరిత హామీలతో గద్దెనెక్కి ఐదు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు రైతు ఋణమాఫీ, రైతు బంధు, కళ్యాణలక్ష్మి లాంటి పథకాలను కూడా అమలు చేయకపోవడంతో నిరుపేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు కేసీఆర్ చేపట్టిన పథకాలను గుర్తుంచుకుని మరీ చెబుతున్నారన్నారు. ఇలాంటి నిరుపేద ప్రజల అభివృద్ధి కేవలం బీఆర్ఎకే సాధ్యమని బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డికి ప్రతి ఒక్కరు ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయిని ఉదయ్‌రంజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు నీట మునిగి పదవ తరగతి విద్యార్థి మృతి



నవతెలంగాణ-కొల్చారం

ప్రమాదవశాత్తు నీట మునిగి పదవ తరగతి విద్యార్థి మృతి చెందిన సంఘటన కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి శివారులో చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కౌడిపల్లి మండలం సదాశివపల్లి గ్రామానికి చెందిన కొండి భూమయ్య, యశోద దంపతులకు ఇద్దరు కుమారులు కొండి రాజు, కొండి దుర్గేష్‌లు ఉన్నారు. పెద్ద కుమారుడు దుర్గేష్ 10వ తరగతి చదువుతున్నాడు. వేసవి సెలవుల నేపథ్యంలో వీరు కొన్ని రోజులుగా పొట్టకూటి కోసం పోతంశెట్టిపల్లి వైన్స్ సమీపంలో ఖాళీ సీసాలు ఏరుకుంటూ జీవనోపాధి పొందేవారు. అయితే రోజు మాదిరిగా తల్లితండ్రులతోకలిసి ఖాళీ సీసాలు ఏరుకుని ఎండ వేడి తట్టుకోలేక సమీపంలోని మంజీర నదిలో స్నానం చేసేందుకు వెళ్లారు. ముందుగా తండ్రి భూమయ్య, తల్లి యశోద, చిన్న కుమారుడు రాజులు స్నానం చేసి ఒడ్డుకు చేరుకోగా పెద్ద కుమారుడు దుర్గేష్ (16) స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీట మునిగాడు. అతనికి ఈత రాకపోవడం, చాలాసేపు కనిపించకపోవడం పట్ల తల్లి యశోద బోరున విలపించారు. శబ్దం విన్న ఇరుగు పొరుగు వారు అక్కడికి చేరుకుని నీటి మడుగులో గాలించగా శవమై కనిపించినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ ఘటన స్థలికి చేరుకుని శవాన్ని ఒడ్డుకు చేర్చి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు



నవతెలంగాణ-నార్సింగి

మండల బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు ఆగడం లేవు. ఒక్కొక్కరుగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. సోమవారం దుబ్బాక కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్‌లో రైతు కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎన్నం రాజేందర్ రెడ్డి ప్రోద్భలంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు అయిన మాజీ ఎంపీటీసీ మిధునపు యాదగిరి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రోమాల రాజు మరో ఇరవై మందితో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలోకి చేరినట్లు తెలిపారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండలం లో కాంగ్రెస్ బలపడుతుందని, చాలా మంది ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ అభివృద్ధి పథకాల అమలును చూసి కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. శాసన సభ ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీలు కచ్చితంగా నెరవేరుస్తామని, ఇప్పటికే ఐదు హామీలు అమలు చేశామని వెల్లడించారు. మెదక్ గడ్డమీద మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు లక్ష ఓట్ల మెజారిటీతో గెలుస్తారన్నారు. తెలంగాణలోని అన్ని లోక్‌సభ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తుందని నమ్మకాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యేమికె రాజు, తొంట స్వామి, దొంతి దేవదాస్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతాం

- ఆగష్టులోగా రుణమాఫీ చేస్తాం
- ఇప్పటికే రైతు బంధు రైతుల ఖాతాల్లోకి
- మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ-మనోహరాబాద్

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చి ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేసి తీరుతుందని ఇప్పటికే రైతుల ఖాతాల్లోకి రైతు బందు డబ్బులను జమచేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా రాష్ట్ర ఫుడ్స్ మాజీ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డితో కలిసి మనోహరాబాద్ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారంతో పాటు ఉపాదిహామీ కూలీల వద్ద ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పదోవపట్టించాలని చూస్తున్నారన్నారు. అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజల సంక్షేమ కోసం పాటుపడేది కేసవలం కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటుందని తెలిపారు.. వచ్చే ఆగష్టు 15లోగా ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తుందని తెలిపారు. ఇప్పటికే రైతు బంధు డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి, రాష్ట్ర నాయకులు చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, నాగిరెడ్డి, నాయిని లక్ష్మినర్సింలుగౌడ్, సంతోష్‌పంతులు, ప్రభాకర్‌రెడ్డిలతో పాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వెంకటరామిరెడ్డి విజయం ఖాయం



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలో బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయం కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించినట్లు వార్డు కౌన్సిలర్ కాటం శోభ, ఆర్యవైశ్య సంఘం నాయకులు శివకుమార్‌లు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ ఇంటింటా తిరుగుతూ వెంకట రామ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్, బిజెపి లు రెండు ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగించారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలు అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు రమేష్ , శ్రీనివాస్, చంద్రశేఖర్, శ్రీకాంత్, కేదారినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు ద్రోహం చేసిన పార్టీకి బుద్ధి చెప్తాం

- బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలి
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-చేగుంట

ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండా, రిజర్వేషన్లను తొలగిస్తామంటున్న బీజేపీకి మాదిగల ఓట్లను అడిగే నైతిక హక్కు లేదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ అన్నారు. ఉమ్మడి చేగుంట మండలం మాసాయిపేటలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాదిగలకు ఎంపీ టికెట్ కేటాయించకుండా మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా మాదిగల శక్తి ఎంతో చూపించాలని ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ఉన్న బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని మాదిగ ఉపకులాలకు పిలుపునిచ్చారు. మొదటి నుంచి ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ఉన్నటువంటి బీఆర్ఎస్ పార్టీకే మాదిగ, మాదిగ ఉపకులాల మద్దతు అని బీఆర్ఎస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని అత్యధిక మెజరిటీతో గెలిపించుకోవాలని వంగపల్లి శ్రీనివాస్ అన్నారు. మూడోసారి కేంద్రంలో అధికారం వస్తే రిజర్వేషన్లు తొలగిస్తామని చెబుతున్న బీజేపీ మాదిగలను ఓట్లు ఎలా అడుగుతుందో సమాధానం చెప్పాలని వంగపల్లి ప్రశ్నించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తానని చెప్పి పది సంవత్సరాలు గడిచినా పార్లమెంట్‌లో పది నిమిషాలు కూడా వర్గీకరణ అంశాన్ని లేవనెత్తకుండా మాదిగలను ఓట్లు అడగడం అంటే మరోసారి బీజేపీ మాదిగలను మోసం చేసే కుట్ర అని వారన్నారు. మనువాద బ్రాహ్మణయ్య మనుధర్మ శాస్త్రాన్ని అనుసరిస్తున్న బీజేపీకి ఓటు వేయడం అంటేనే మన కంట్లో మన వేలు పొడుచుకోవడమని వారు సూచించారు. ఈ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి ఒక్క ఎంపీ టికెట్ కూడా కేటాయించకుండా మరోసారి మాదిగ ఓట్లతో గద్దెనెక్కాలనుకునే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని వంగపల్లి అన్నారు. మొదటి నుంచి ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ఉండి తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకు వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని గెలిపించి మరోసారి వర్గీకరణ గురించి పార్లమెంట్లో మాట్లాడే గొంతుకను నిలబెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు పొట్ట పెంజర రమేష్, ఈదునూరి యాకయ్య, జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్ ఖన్నా, బి.హరిప్రసాద్, గుడ్డి కృష్ణ , తొంట దుర్గాపతి, చీమల బిక్షపతి, చీమల శేఖర్, ఎంఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు వరిగడ్డి చందు, ధర్మారపు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

24 గంటల కరెంటు ఇచ్చిన నాయకుడు కేసీఆర్

- వ్యవసాయాన్ని పండగలాగా మార్చిన నాయకుడు
- మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి



నవతెలంగాణ-మనోహరాబాద్

రైతుల సంక్షేమంకోసం పాటుపడిన నాయకుడు కేసీఆర్ అని రైతులకు 24 గంటల ఉచితంగా విద్యుత్ ఇచ్చి రాష్ట్రంలో రైతులకు పెట్టుబడి కింద రైతు బంధును అందించి వ్యవసాయాన్ని పండగలాగా మార్చిన నాయకుడు కేసీఆర్ అని ప్రతి ఒక్కరు బీఆర్ఎస్‌కు ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి, నాయకులు సత్యనారాయణగౌడ్‌లు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కిష్టాపూర్, ఇమాంపూర్ గ్రామాలలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క రైతులే కాదు ప్రతి నిరుపేదకు కూడా ఏమి అవసరమని ముందుగానే ఆలోచించి సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ఆదుకుంది కేసీఆర్ ఒక్కరేనన్నారు. ప్రతి రైతుకు చిన్నా పెద్దా అనేతేడా లేకుండా ప్రతి ఒక్కరికి రైతు బందు, రైతు భీమా, 24 గంటల ఉచిత విద్యుత్ లాంటి సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. గతంలో త్రాగు నీటికి ఎంత ఇబ్బందులు పడేవారో అందరికి తెలుసని అలా కాకుండా ఇంటింటికి త్రాగు నీరందించి వారి బాధలు తీర్చిన వ్యక్తి కేసీఆర్ అన్నారు. చెప్పినవి చెప్పనివి అన్ని సంక్షేమ పథకాలను అమలు చేసింది కేసీఆరేనన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ అన్ని దొంగ మాటలు చెప్పి ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీకి ప్రజలంతా ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. మెదక్ పార్లమెంటు ఇంకా అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్రిష్టారెడ్డిలతో పాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకట్రాంరెడ్డి విజయం కోసం ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-చేగుంట

పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి, మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డి విజయం కోసం బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, గ్రామ అధ్యక్షుడు మైలారం రామచంద్రంల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత ప్రభుత్వ హాయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల పథకాలు అమలు చేయడంలో విఫలమైందని, వెంకటరామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, డిష్ రాజు, అన్నం రవి, సోమ వెంకటేష్, సత్యనారాయణ, రుక్మాపూర్ ఎంపీటీసీ గాండ్ల లతానందం, మాజీ సర్పంచ్ స్వప్న అంజిరెడ్డి, పలువురు సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు రోడ్ షో



నవతెలంగాణ-వెల్దుర్తి: బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేస్తే రాష్ట్రంలో దేశంలో అభివృద్ధి కుంటూ పడే అవకాశం ఉంటుందని అందుకు ఓటర్లు ఆలోచించి బీజేపీ బలపరిచిన మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి ప్రధాన వీధుల గుండా హైస్కూల్ గ్రౌండ్ వరకు బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు మండల నాయకులు జిల్లా నాయకులతో కలిసి భాజభజంత్రాల మధ్య రోడ్ షో నిర్వహించారు. అనంతరం హై స్కూల్ గ్రౌండ్‌లో ఓటర్లను ఉద్దేశించి మాట్లాడారు. గతంలో బి ఆర్ఎస్ పార్టీ ప్రజల సమస్యలను పట్టించుకోక సొంత ప్రయోజనాల కోసం పరిపాలన చేసిందన్నారు. దళిత ముఖ్యమంత్రిని చేస్తానని మాట తప్పారని మూడు ఎకరాల భూమి ఇస్తానని డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తానని దళిత బంధిస్తానని సబ్బండ వర్గాలను మోసం చేశారని గుర్తు చేశారు. ధరణి పేరుతో భూములను లాక్కొని కుబేరులయ్యారన్నారు. నిన్నగాక మొన్న గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ప్రజల్లో మార్పు చేస్తామని చెప్పి 6 గ్యారంటీల అమలు నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. రైతు బంధు రైతు రుణమాఫీ చేయడంలో విఫలం చెందారని అన్నారు. ఈ మాయమాటలను గమనించి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు రాష్ట్రాలకు కేంద్రం ద్వారా ఉచిత బియ్యం ప్రతి గ్రామ గ్రామాన మరుగుదొడ్ల నిర్మాణం, రైతు వేదికలకు, వైకుంఠధామాలకు నిధులు మంజూరు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న నిధుల గురించి రాష్ట్ర ప్రజలకు తెలవకుండా వారి ఫోటోలనే వేయించుకొని రాష్ట్ర ప్రభుత్వమే అభివృద్ధి చేస్తుందని గొప్పలు చెప్పడం జరుగుతుందన్నారు. వీటినన్నిటిని గమనించి బీజేపీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావును గెలిపించి కేంద్రంలో మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యేవిధంగా ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చెంది నర్సింలు, శ్రీనివాస్ గౌడ్, మండల ఇన్చార్జి బుచ్చేస్ యాదవ్, నర్సాపూర్ నియోజకవర్గ బీజేపీ నాయకుడు రమణారావు, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి మురళి యాదవ్, శేఖర్ గౌడ్, గోనేష్, వివిధ గ్రామాలకు చెందిన బిజెపి కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్



మర్కుక్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సాయి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో సోమవారం డీసీసీ అధ్యక్షులు మాజీ గజ్వేల్ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సాయి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎంపీ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి నీల మధు విజయం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మొర్సు మహేష్ రెడ్డి, ర్యాకం స్వామి, ఆంజనేయులు, మల్లేష్, నర్సింలు, పుట్ట సాయిలు, పుట్ట ఆంజనేయులు, కానమైన శేఖర్,పుట్ట నర్సింలు, లింగ భాస్కర్, గంగాపూర్ యూసూఫ్ ఖాన్ వార్డు మెంబర్ ద్యావరి ఐలేనీ, పుట్ట రవి, ఆర్.వెంకటేష్, పుల్ల కనకయ్య, శాతంగారి శివ, తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంపల్లి శ్రీనువాస్ ,బిర్బాల్ సింగ్ తదితరులున్నారు.

నీలం మధు విజయం ఖాయం

నవతెలంగాణ- గజ్వేల్



కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ కౌన్సిలర్ నక్కా శశికళ రేగొండ, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని సంగుపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఓట్ల శాతం పెరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ

మండలంలో ప్రారంభమైన కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-దౌల్తాబాద్



మండల పరిధిలోని దీపాయంపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రచారాన్ని సోమవారం ప్రారంభించారు. జాతీయ ఉపాధి హామీ కూలీలకు అంబలి పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారు లాలు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మద్దెల స్వామీలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సేవలను కూలీలకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేశారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఆగస్టు 15వ తేదీ లోపుగా రెండు లక్షల రైతు రుణమాఫీని ప్రభుత్వం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు యాదవ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

భువనగిరి ఎంపీగా మల్లేశంను గెలిపించాలి

నవతెలంగాణ-మద్దూరు



భువనగిరి ఎంపీగా క్యామ మల్లేశంను గెలిపించాలని. దూల్మిట్ట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి కోరారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండలం లోని కొండాపూర్ గ్రామం లో సోమవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలతో అధికారంలోకి వచ్చిందన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఓడించాలన్నారు.

బీజేపీకి ఓట్లు వేయకండి

నవతెలంగాణ-గజ్వేల్



మెదక్ పార్లమెంట్ పరిధిలో బిజెపికి ఓట్లు వేయవద్దని కాంగ్రెస్ పట్టణ నాయకులు మామిడి కృష్ణ అన్నారు. సోమవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా తొమ్మిదో వార్డులో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీకి ఓట్లు వేస్తే ప్రజల భవిష్యత్ నాశనం చేస్తారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నీల మధును గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సబ్బని నరేష్ తదితరులు ఉన్నారు.

గజ్వేల్‌లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మాజీ కౌన్సిల్ సభ్యులు సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, పార్టీ నాయకులు నాగరాజు తదితరులు ప్రచారం నిర్వహించారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని వారు చెప్పారు. ప్రచార కార్యక్రమంలో మాజీ కౌన్సిల్ సభ్యులు రాజ్ కుమార్, మాజీ వార్డు నెంబర్ అనిల్, వెంకట్ గౌడ్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

మద్దూరులో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు మండల కేంద్రంలో చలివేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన మహమ్మద్ అజర్, తన తండ్రి మహమ్మద్ షర్ఫుద్దీన్,జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడానికి ముందుకు రావడంతో బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

రఘునందన్ రావు విజయం ఖాయం

నవతెలంగాణ-గజ్వేల్



పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రఘునందన్ విజయం ఖాయమని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బండారు మహేష్ అన్నారు. గిరిపల్లి గ్రామం లో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల్లో బిజెపి గెలిచి మూడోసారి అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, నాయకులు పంజాల వెంకటేష్ గౌడ్, నవీన్ ,స్వామి, కుమార్ గౌడ్, శ్రీకాంత్ ,ఆనంద్ గౌడు అభి, నరేష్, రజనీకాంత్ ,శంకర్ గౌడ్, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు భరోసాగా కాంగ్రెస్ పార్టీ

నవతెలంగాణ-బెజ్జంకి



యువత ఉపాధి కల్పనకు భరోసాగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని కవ్వంపల్లి యువసేన అధ్యక్షుడు కత్తి రమేశ్ సోమవారం తెలిపారు. ఉపాధి కల్పించడంలో యువతను బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాలు విస్మరించాయన్నారు. యువత అలోచించి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు ఓటేసి గెలిపించాలని రమేశ్ విజ్ఞప్తి చేశారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఎస్పీ

నవ తెలంగాణ- దౌల్తాబాద్



మండల పరిధిలోని లింగుపల్లి గ్రామానికి చెందిన డి బిఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్ద లింగన్న గారి శంకర్ వాళ్ల తండ్రి రాజయ్య అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకొని సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు అదే మాదిరిగా రాజయ్యకు జోహార్ అర్పించారు. మానవునికి జననం ,మరణం సహజం మానవుడు బతికి ఉన్నన్ని రోజులు మంచి చెడులే చిరకాలం జ్ఞాపకాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు ముత్యాల నరసింహులు బహుజన సమాజ్ పార్టీనియోజకవర్గ నాయకులు దుబ్బాక నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిబొల్లం రాజేష్ శ్రీరాముల సుధాకర్ దుబ్బాక మండల అధ్యక్షులు సుద్దాల రాజు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

అవకాశవాద రాజకీయాలను తరిమికొట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాళ్ల బండి శశిధర్

నవ తెలంగాణ-మద్దూరు

ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతును ప్రజలు ఆదరించి భువనగిరి సిపిఎం పార్లమెంటు అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాళ్ల బండి శశిధర్ కోరారు. మండలంలోని సలక్ పూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ను పార్లమెంటుకు పంపేందుకు గ్రామాలలో రైతులు కార్మికులు కర్షకులు ఒక్కటై ఆశీర్వదించాలని కోరారు . భువనగిరి గడ్డపైన సిపిఎం గెలిస్తే ప్రజల పక్షాన పార్లమెంటులో ప్రజా గొంతుకై కమ్యూనిస్టులు వినిపిస్తారని పేర్కొన్నారు. పది సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బిజెపి పూర్తిగా విఫలమైందన్నారు. ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రైవేట్ పరం చేస్తూ దేశంలో ఎన్నడు లేని విధంగా నిరుద్యోగమును పెంచి పోషించిందని అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసిన చరిత్ర ఎర్రజెండదని అన్నారు . భువనగిరి పార్లమెంటు పరిధిలో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలలో ఒకపక్క ధన బలంతో వస్తున్న అభ్యర్థులకు , మరోపక్క ప్రజల బలంతో వస్తున్న సిపిఎం అభ్యర్థికి జరుగుతున్న యుద్ధంలో ఎగిరేది ఎర్రజెండా అనే అని ధీమా వ్యక్తం చేశారు. పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగితే పేద ప్రజలకు అండగా ఉండి పేద ప్రజల న్యాయం కోసం పోరాడే ఎర్రజెండా పక్షాన నిలిచి ప్రజలు పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్మికులు కర్షకులు కొట్లాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ పెట్టుబడుదారులకు కొమ్ముగాసే విధంగా బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను ఎత్తివేసేందుకు కుట్ర పన్నడం సిగ్గుచేటన్నారు. రాజ్యాంగం రక్షించాలన్న, ప్రజాస్వామ్యంను పరిరక్షించాలన్న కేంద్రంలో బిజెపిని సాగనంపాలని అన్నారు. దేశాన్ని హిందూ దేశంగా మార్చి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు బిజెపి కుట్ర చేస్తున్నారని అన్నారు . రాముడు పేరుతో బిజెపి రాజకీయాలు చేస్తూ కులమతాల మధ్య చిచ్చులు పెట్టి , మత విద్వేషాలను రెచ్చగొడుతూ హిందుత్వ పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారిని



ఈ దేశం నుంచి తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాటికొండ రవి, గ్రామ శాఖ కార్యదర్శి ఎండి షఫీ, బీరయ్య, కనకయ్య, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

- ఆరు రోజులపాటు ఉత్సవాలు నిర్వహణ
- నేటి నుంచి ఉత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్‌లో అంత్యంత ప్రసిద్ధిగాంచిన రంగనాయక స్వామి దేవాలయంలో ప్రతి యేట వైశాఖ మాసం శుద్ధ పాడ్యమి పంచమి వరకు నిర్వహించే గోదా రంగనాయకుల స్వామి బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. ఇందులో భాగంగా ఆరు రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు బంధువులు అధిక సంఖ్యలో బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోదా రంగనాథుల కళ్యాణం రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటారు. మొదటిరోజు 07 మంగళవారం సాయంత్రం 6 గం.లకు సాయంఆరాధన , వేద విన్నపం, స్వాములచే ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రారాయణం ప్రారంభం, అనంతరం స్వామికి ఆరగింపు- తీర్థప్రసాద గోష్ఠి, రెండవ రోజు 08 బుధవారం ఉదయం 6 గం. స్వామి సుప్రభాతం సేవ,పాంచరాత్ర ఆరాధన,తిరుప్పావై సేవాకాలం,ప్రాబోధకి ఆరగింపు, ఉ 8-12 గంటల మధ్య దివ్య ప్రబంధ ప్రారాయణం, తీర్థప్రసాద గోష్ఠి, సాయంత్రం 6 గంటల నుంచి నమ్మాళ్వార్ పరమపద ఉత్సవము, భజన కార్యక్రమం, 9 ప్రసాదముల విశేష ఆరగింపు, మంగళాశాసనము, తీర్థగోష్ఠి, ప్రసాద వితరణ మూడవరోజు 09 గురువారం సాయంత్రం 6 గంటలకు విష్ణుసహస్రనామ పారాయణం, బ్రహ్మో త్సవ ఆరంభం, విష్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యా హవాచనము, రక్షా బంధనము, రుత్విగ్వరణము, అంకురారోపణం, దేవతాహ్వానం ఆరగింపు. తీర్థప్రసాద గోష్ఠి, నాలుగవ రోజు 10 శుక్రవారం ఉ. 6గం.ల నుండి సుప్రభాత సేవ, తిరుప్పావై, ప్రాబోధకి ఆరగింపు.ఉ. 9 గం. ల నుండి మూలస్వామి, ఉత్సవమూర్తులకు నవకలశ, స్నపనము అనంతరం ఆరగింపు, ప్రసాదగోష్ఠి సాయంత్రం 5 గం. లకు గ్రామవీధుల్లో అశ్వ వాహన సేవ అనంతరం ఎదుర్కోలు ఉత్సవం సాయంత్రం 6గం.ల నుంచి కన్నుల పండుగగా గోదా రంగనాథుల దివ్య కళ్యాణ మహోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం. 5వ రోజు 11 శనివారం ఉ. 6 గం. నుండి సుప్రభాత సేవ, ఆరా ధన, తిరుప్పావై,ప్రాబోధకి ఆరగింపు, సాయంత్రం 6గం.ల నుంచి స్వామి వారి దివ్య గరుడవాహనసేవ, బండ్లు తిరిగే కార్యక్రమం శకటోత్సవము,ఆరగింపు, ప్రసాదగోష్ఠి, 6 వ రోజు 12 ఆదివారం : తెల్లవారుజాము 4గం. సుప్రభాత సేవ రథప్రతిష్ఠ హవనం, రథబలి కార్యక్రమాలతోపాటు 6 గం. నుంచి స్వామి వారి ఉత్సవ విగ్రహాలను దివ్య విమాన రథోత్సవంలో ప్రతిష్ఠించి గ్రామంలో పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తారు. ఉ 10గం. లకుస్వామివారి శతఘటాభిషేకం, అలంకారం, ఆరగింపు, మహదాశీర్వచనం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి చేశామని ఆలయ అభివృద్ధి కమిటీ



సభ్యులు తెలిపారు. ఆరు రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలతో మండల కేంద్రంలో పండగ వాతావరణం నెలకొననుంది.రంగనాయక స్వామి కోరిన కోరికలు తీర్చి తమ పిల్లాపాపలను పంటలను సల్లగా చూసుకుంటాడని గ్రామస్తుల అపార నమ్మకమని ప్రతి సంవత్సరం గ్రామంలో రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు అనావాయుతిగా నిర్వహిస్తున్నాం. ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించేందుకు గుడిని విద్యుత్ దీపాలతో అలంకరించి అందంగా ముస్తాబు చేశామని. పురోహితులు అప్పాల మాధవ శర్మ ఆధ్వర్యంలో గోదారంగనాయకుల స్వామి కళ్యాణం అ త్యంత వైభవంగా జరగనుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నీలం మధు ముదిరాజ్ భారీ మెజారిటీతో గెలుపించాలి

నవతెలంగాణ -నంగునూరు

మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ భారీ మెజారిటీతో గెలిపించాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి తెలియజేశారు. సోమవారం నంగునూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 5న జరిగిన రోడ్డు షోలో సిద్దిపేటలో అధిక మెజారిటీ రావాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కార్యకర్తలకు సూచించారని పేర్కొన్నారు. మండల అధ్యక్షులు తప్పెట శంకర్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు గౌరబోయిన సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, సిటిజన్ క్లబ్ మాజీ అధ్యక్షులు మంగు హరి హర రావు కాంగ్రెస్ పార్టీ లో చేరారని చెప్పారు.అదే విధంగా నంగునూరు కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు చింతల నవీన్, చేకూటి మధు, గుండబోయిన సాయి,గౌరబోయిన వెంకట్‌తో సహా పది మంది కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలియజేశారు. సిద్దిపేట ప్రజల మేలుకోసం మేధావి వర్గం మేల్కొని దేశంలోనే కాంగ్రెస్ పార్టీ కి



రాహుల్ గాంధీకి అండ దండగా నిలువాలన్నారు. నియోజకవర్గంలో నీలం మదుకు అధిక మెజారిటీ వచ్చే విధంగా అందరు కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు..చేరిక సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాడూరి శ్రీనివాస్ గౌడ్,గంప మహేందర్ రావు,చెలికాని యాదగిరి,గాండ్ల రమేష్,జంగిటి శ్రీనివాస్, వంగరి నాగరాజు,గయాస్ ఉద్దీన్,గౌరబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల విస్తృత ప్రచారం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని పదవ వార్డులో కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ఎల్లమ్మ ఆలయంలో సోమవారం పూజలు చేశారు. అనంతరం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటేయ్యాలని ఓట్లు అభ్యర్థించారు. బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య, టౌన్ ప్రెసిడెంట్ బండిపెల్లి రాజు, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి తిప్పారపు మల్లేశం, జెల్ల ప్రభాకర్, బండి వేణు, ఐలేని శ్రీనివాస్ రెడ్డి, ఇస్కిల్ల ఐలయ్య, బొనగం రమేష్, రొడ్డ మల్లేశం, బోనగం లక్ష్మీనారాయణ, లింగాల లక్ష్మణ్, బోనగిరి ఎల్లయ్య ప్రభాకర్, దుర్గయ్య మల్లయ్య సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీకి ఓటు వేస్తే రిజర్వేషన్లు మార్పు

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ- గజ్వేల్



బీజేపీకి ఓటు వేస్తే రిజర్వేషన్లు మారుతాయని, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఉన్న కరెంటు పోతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం గజ్వేల్ మండలం సింగాటం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీకి ఓటు వేస్తే రిజర్వేషన్లను మార్చి ప్రజలను ఇబ్బంది పెడతారని ఓటు ద్వారా మోడీకి బుద్ధి చెప్పాలన్నారు. మోడీ, రేవంత్ రెడ్డి ఒకటేనన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో అధికారం వచ్చిన ఐదు నెలలు గడవక ముందే కరెంటు కష్టాలు తీసుకువచ్చి రైతుల పంటలను ఎండబెట్టినట్లు ఆయన గుర్తు చేశారు. పది సంవత్సరాల్లో తెలంగాణను దేశం చిత్రపటంలో నిలిపిన ఘనత కేసిఆర్ కుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణా గౌడ్, మండల సమన్వయ సభ్యులు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి. మద్ది రాజిరెడ్డి, దయాకర్ రెడ్డి, తాటికొండ మధుసూదన్ రెడ్డి, రఘుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, గొడుగు స్వామి, బారసా మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, అహ్మద్, మాజీ డైరెక్టర్లు కె నర్సింలు, బాస్కర్, నాయకులు కొమురయ్య, శివ కుమార్ పంగ మోహన్ బాబు, కొలిచెల్మ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మల్లేశం, నరేష్ , కిష్టారెడ్డి, జైపాల్ రెడ్డి, లక్ష్మరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వడ్ల నరేశ్, వెంకటేష్ యాదవ్, గాలెంఖ శ్రీను, కరుణాకర్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కాంగ్రెస్ ప్రచార హెూరు

నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరుగా కొనసాగిస్తున్నారు. సోమవారం మండల పరిధిలోని చేబర్తి, పాతూరు గ్రామాలలో మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి, తాజా మాజీ సర్పంచ్ అరుణ నర్సింలు ఆధ్వర్యంలో మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో భాగంగా హస్తం గుర్తుకు ఓటు వేసి నీలం మధును గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఐదు గ్యారంటీలను అమలు చేస్తున్నామన్నారు. ఆరోగ్యారెంటీగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఆగష్టు 15 వరకు చేస్తున్నామని పేద ప్రజలను ఆదుకునే కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



పాతూరు నర్సింలు, చేబర్తి యూత్ నాయకులు అనిల్, అరవింద్, సాయికుమార్, రమేష్, శ్రీను, మహేష్ చేబర్తి పాతూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

అంగడికిష్టాపూర్‌లో బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-మర్కుక్ : విద్యావంతుడైన మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి కారు గుర్తుకు ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం యాదవ్,వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ కెసిఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి 100 రోజులలో సాగు నీరు లేక కరెంటు లేక రైతుల పొలాలు నెర్రలు పారుతున్నయన్నారు. మరో సారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే పరిస్థితులలో ప్రజలు లేరన్నారు. తిరిగి ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థులు బారి మెజారిటీతో గెలిపించటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో అంగడికిష్టాపూర్ మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్,ఎంపీపీ గోలి నరేందర్, ఎంపిటిసిల ఫోరం మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, సీనియర్ నాయకులు బబ్బూరి రాందాస్ గౌడ్, యావగారి సంతోష్ రెడ్డి, శ్రీరాములు, కుమ్మరి కనకయ్య, రాంచంద్రం, మన్నె అంజనేయులు, సుదర్శన్ గౌడ్, లక్ష్మణ్, వెంకటేష్ తదితరులున్నారు.

రఘునందన్ రావు విజయం కోసంప్రచారం



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్, పాములపర్తి, తదితర గ్రామాలలో మెదక్ ఎంపీ బిజెపి అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు విజయం కోసం పార్టీ నాయకులు ప్రచారం చేశారు. చేబర్తి గ్రామంలో బిజెపి నాయకులు ఉపాధి హామీ కూలీలను కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి రఘునందన్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గంధమల చంద్రం, కొంతం శ్రీనివాస్, మర్కుక్ మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కొండ బాలకృష్ణ, దేశమైన రామాంజనేయులు. పెద్ద గిల్క కృష్ణ, మహేష్, దేశమైన బాబు తదిరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 7 మే 2024 | www.navatelangana.com

ఎంసిసి ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉండాలి

సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి

నవతెలంగాణ-మెదక్



పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అక్రమ నగదు, మద్యం జప్తు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలు,1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులు, సామాజిక మాధ్యమాల్లో గమనించే ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు మొదలగు నివేదికలను ప్రతిరోజు సకాలంలో సమర్పించాలని సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి అన్నారు. సోమవారం మెదక్ కలెక్టరేట్‌లో ఎన్నికల సమీకృత ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రంను పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటుచేసిన ఎన్నికల సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రంలో జీపీఎస్ మానిటరింగ్, 1950 కాల్ సెంటర్, కంట్రోల్ రూం, సి-విజిల్, ఎంసీఎంసి, సోషల్ మీడియా విభాగాల పనితీరును, ఎన్నికల సమీకృత జిల్లా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలి

కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్



పోలింగ్ విధులు, ఎన్నికలకు సంబంధించిన ఇతర విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. సోమవారం మెదక్ కలెక్టరేట్‌లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగంపై సంబంధిత అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లతో సెల్ కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది కొరకు ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటర్ ఫెసిలిటేషన్ పార్లమెంట్ పరిధిలో ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కేటాయింపు, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోస్టల్ బ్యాలెట్ కేటాయింపు విషయాన్ని సరైన అవగాహనతో కొనసాగించాలని, పార్లమెంట్ పరిధిలో ఉద్యోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారి ఓటు హక్కును సమర్థవంతంగా వినియోగించడానికి సూచనలు చేశారు.

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఖేల్ ఖతం దుకాణం బంద్

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ఎంపీ అభ్యర్థి నీలం మధు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఖేల్ ఖతం, దుకాణం బంద్ అని, పేద బడుగు బలమైన వర్గాల బిడ్డ మెదక్ ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు కోరారు. సోమవారం మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జోలికొస్తే బీఆర్ఎస్ పార్టీని బొంద పెడతామని, తెలంగాణ ప్రజలు ఎమ్మెల్యేల ఎలక్షన్ ఎన్నికలలోనే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదు పథకాలు అమలు చేశామన్నారు. ఎన్నికల్లో మెదక్ ఎంపీగా నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల తర్వాత అభివృద్ధి పనులు గ్రామాలలో మొదలవుతాయన్నారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం నిధులతో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేయిస్తానని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో ఇల్లు లేని ప్రతి పేదవారికి రూ. 5 లక్షలు మంజూరు చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో కేరళ ఎంపీ, సి డబ్ల్యూ సి మెంబర్ సురేష్, రాష్ట్ర నాయకులు మ్యడం బాలకృష్ణ, హవేలీ ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, బూరుగుపల్లి ఎంపిటిసి అర్చన శ్రీనివాస్, జిల్లా పార్టీ నాయకులు బొజ్జ పవన్ పరశురామ్ గౌడ్, అక్బర్, నోముల శ్రీకాంత్, లక్ష్మారెడ్డి,,మాజీ మెదక్ వైస్ ఎంపీపీ దుంబాల శంకర్, బూరుగుపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మంజుల సిద్ధగిరి గౌడ్, వెంకట్ రాములు, సాయిబాబా, డాక్టర్ రాములు, శ్రీనివాస్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వెంకట్, పొట్టేళ్ల బాబు, ప్రతాప్ రెడ్డి, కిషన్ రెడ్డి, గడ్డం మహేష్, లెంక రాజు, తదితరులు పాల్గొన్నారు.



ఓట్ల కోసం... చిచ్చు పెడుతున్న బీజేపీ

దళితులు, బిసి, మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం
మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ ఒబేదుల్లా కొత్వాల్
గజ్వేల్‌లో ముస్లిం మైనార్టీల ఆత్మీయత సమావేశం

నవతెలంగాణ- గజ్వేల్



ఓట్ల కోసం బిజెపి కులాలు, మతాల పేరిట రాజకీయం చేస్తూ ప్రజలను రెచ్చగొడుతోందని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లాకోత్వాల్, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ విమర్శించారు. సోమవారం గజ్వేల్‌లో నిర్వహించిన మైనార్టీ ఆత్మీయ సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్లు భూంరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ తో కలిసి వారు ప్రసంగించారు. దేశంలో భిన్న మతాలు, భిన్న కులాలు సోదర భావంతో కలిసి ఉండే వాళ్లను బీజేపీ మతం పేరుతో విడదీస్తూ రాజకీయాలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో సెక్యులర్ పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు పెద్దపీట వేసి ఆదుకుందన్నారు. అయితే బిజెపికి మరోసారి అధికారం అప్పగిస్తే రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు ఎత్తివేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మైనార్టీలు ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని, లేని పక్షంలో భవిష్యత్తు తరాలు క్షమించబోవని అన్నారు. దేశంలో మరోసారి బిజెపికి అధికారం వస్తే దేశం విచ్చిన్నకరమవుతుందని వారు ఆవేదన చెందారు. మెదక్ పార్లమెంటులో అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా నిలిచి లక్ష మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. దీనికోసం ముస్లిం మైనార్టీలు ఏకమై కాంగ్రెస్‌కు అండదండలు అందించాలన్నారు. మెదక్ లో బిజెపి నీడ కనిపించవద్దని ఆ పార్టీకి ఓట్లు వేయవద్దని వారు పిలుపునిచ్చారు. వైయస్సార్ హయాంలో మైనార్టీలకు రాష్ట్రంలో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించగా, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 12 శాతం రిజర్వేషన్ల పేరిట మైనార్టీలను మభ్యపెట్టి కేసీఆర్ పదేండ్లపాటు ఓటు బ్యాంకు రాజకీయాలు చేశాడని తెలిపారు. ప్రస్తుతం జరిగే పార్లమెంట్ ఎన్నికలను దేశం దక్షిణాది వైపు చూస్తోందని, మనమిచ్చే తీర్పుతో బిజెపికి గుణపాఠం కావాలని అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానిని చేయడమే లక్ష్యంగా దళిత, బీసీ, మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని వివరించారు. మైనార్టీ నేతలు సయ్యద్ మతీన్, సమీర్, షరీఫ్, ఎగ్బాల్, సర్దార్ ఖాన్, అజ్గర్, డాక్టర్ వహీద్ , సాజిద్ బేగ్, పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అంక్షా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మద్దూరి మల్లారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మోనగారి రాజు, రాములు గౌడ్, మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, నంగునూరి సత్యనారాయణ, కో ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్‌ను ఓడించాలి

రాజ్యాంగాన్ని మారుస్తానన్న బీజేపీకి ఓటు వేయ్యొద్దు
టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నాల కుమార్ మాదిగ

నవతెలంగాణ-మర్కుక్



మాదిగలకు ఒక్క లోకసభ స్థానం కేటాయించకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి మాదిగ సమాజం ఓటుతో బుద్ధి చెప్పాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నాల కుమార్ మాదిగ కోరారు. రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల్లో మూడు ఎస్సీ రిజర్వుడ్ స్థానాలు ఉన్నా ఒక్క సీటును కేటాయించలేదన్నారు. సోమవారం మర్కుక్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రజా స్వామ్యాన్ని ప్రమాదంలో పడెసి ప్రజా సంక్షేమాన్ని, సుస్థిర అభివృద్ధిని గాలికి వదిలి అధికారం కొరకు విద్వేషాలు, మతతత్వాలను రెచ్చగొడుతూ, సమాజాన్ని విచ్చిన్నం చేసే ప్రయత్నాలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీలను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలన్నారు. చిన్న రాష్ట్రాలు ప్రాంతీయ పార్టీలతోనే అభివృద్ధి చెందుతాయని టిఎమ్మార్పీఎస్ మాదిగల మద్దతు బీఆర్ఎస్ పార్టీకి ఉంటుందని తెలిపారు. గతంలో బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే వంద రోజుల్లో ఏబిసిడి వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చి రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన ఏబిసిడి వర్గీకరణ చేయకుండా మాదిగలను వంచించిన బిజెపి మోడీకి మాదిగలు ఓటు వేయరాదని, చిన్న రాష్ట్రాలు ప్రాంతీయ పార్టీలతోనే అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ గజ్వేల్ మండల ఇంచార్జి బాలకృష్ణ, నియోజవర్గ నాయకులు గంగాల మల్లేశం, బోనాల నర్సింలు , తదితరులున్నారు.

గుండెపోటుతో హమాలీ కార్మికుడు మృతి

నవతెలంగాణ - రాయపోల్



గుండెపోటుకు గురై పేద కుటుంబానికి చెందిన హమాలీ కార్మికుడు మృతి చెందిన సంఘటన రాయపోల్ మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.రాయపోల్ మండల కేంద్రానికి చెందిన పంబాల జలేందర్ (48) గత 15 సంవత్సరాలుగా గ్రామంలో హమాలీ కార్మికుడిగా పని చేసుకుంటూ తనకు ఉన్న కొద్దిపాటి వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆదివారం గుండె పోటు రావడంతో హుటాహుటిన చికిత్స నిమిత్తం 108 వాహనంలో గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ జలేందర్ మృతి చెందాడు. జలంధర్ కు భార్య శోభ, కుమారులు భూపాల్, మధు, కూతురు రేణుక ఉన్నారు. కాగా వీరిలో కుమారుడు భూపాల్, కూతురు రేణుక ఇద్దరి వివాహం చేశారు. ఇదిలా ఉండగా తోటి హమాలి కార్మికుడు గుండెపోటుతో మతి చెందాడని తోటి హమాలి కార్మికులు అంతక్రియల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని అండగా నిలవాలని స్థానికులు కోరుతున్నారు.

అదనపు ఈవీఎంల రెండవ రాండమైజేషన్





నవతెలంగాణ-మెదక్


అదనపు ఈవీఎంల రెండవ రాండమైజేషన్ పూర్తి చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో రెండవ ఈవీఎంల రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మెదక్ పార్లమెంట్ స్థానానికి 44 మంది పోటీలో ఉన్నందున (01) నోటా ఎన్నికల సంఘం కేటాయించిన అదనవు ఈవీఎంలకు నియోజకవర్గాల వారీగా మెదక్ నర్సాపూర్, సిద్దిపేట, సంగారెడ్డి, దుబ్బాక, పటాన్ చెరువు, గజ్వేల్ లోని పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు వివి ప్యాట్ల రెండో విడత రాండమైజేషన్‌ను ఈఎంఎస్ సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తూ ఆన్లైన్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. రెండవ రాండమైజేషన్ ద్వారా ఎన్నికల నిబంధనల మేరకు ఆయా నియోజకవర్గాలకు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

లోకసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్‌లో ఈవీఎం మిషన్ల సప్లిమెంటరీ రాండమైజేషన్ ప్రక్రియ ను నిర్వహించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జిల్లా అదనపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. మనుచౌదరి నిర్వహించారు. ఈ సప్లిమెంటరి రాండమైజేషన్‌లో జిల్లాలో గల 4 నియోజకవర్గాలకు 11 బ్యాలెట్ యునిట్లు, 10 కంట్రోల్ యూనిట్లు, 20 వివి ప్యాడ్ యూనిట్లను ఆయా నియోజకవర్గ ఎఆర్ఓలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఈ ఈవీఎం మిషన్లను పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ జరిగే రోజు వరకు సంబంధిత ఏఆర్ఓల పరిధిలోని శాసనసభ నియోజకవర్గ కేంద్రాలలో గల స్ట్రాంగ్ రూములలో భద్రపరిచి పోలింగ్‌లో ఉపయోగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రతినిధి సిఎచ్. విజయ్ కుమార్, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి ఈ.మల్లేశం, ఎలక్షన్ సూపరింటెండెంట్ మదుసూధన్, ఎలక్షన్ డిటి శ్రీనివాస్, ఆపరేటర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్‌కు పట్టం కట్టాలి

నవ తెలంగాణ- దుబ్బాక



బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ కు పట్టం కట్టాలని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మెదక్ ఎంపీగా నీలం మధు ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.దుబ్బాక పురపాలిక పరిధిలోని 1 వ వార్డు రేకులకుంట మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మండల పరిధిలోని రాజక్కపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మీడియాతో మాట్లాడారు.గతంలో మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి హయాంలో జరిగినట్లే నేడు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్ హయాంలో దుబ్బాక అభివృద్ధి జరుగుతుందన్నారు.తొమ్మిదేళ్లుగా దుబ్బాకలో నిధుల దోపిడి జరిగిందని,ఇక్కడి నేతలు ఆ నిధుల్ని సిద్దిపేట దొరల మోకాళ్ల వద్ద తాకట్టు పెట్టారని విమర్శించారు.దొరల పాలన నుండి దుబ్బాకకు విముక్తి కలగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం పురపాలిక పరిధిలోని చెల్లాపూర్ వార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చెరుకు శ్రీనివాసరెడ్డి సందర్శించారు.అక్కడి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు.ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు అనంతుల శ్రీనివాస్,సల్కం మల్లేశం యాదవ్, దుబ్బాక మండలాధ్యక్షుడు కొంగర రవి,ఉపాధ్యక్షుడు కడుదురి నరేందర్ రెడ్డి,మట్ట కిషన్ రెడ్డి,మంద శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గడీల జనార్ధన్ రెడ్డి,కరాటే శ్రీకాంత్,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్ఎంపి వైద్యుడికి అండగా మంత్రి

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు నారదాసు రమేశ్ కు గత నెల 24 న బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో హుటాహుటిన హన్మకొండ ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకెళ్ళి వారం పాటు చికిత్స అందించారు. ఆ తర్వాత మెరుగైన వైద్యం అందించేందుకు నిమ్స్ హైద్రాబాద్‌కు తరలించారు. అక్కడ ఆయన కోలుకున్నారు. సిఎంఆర్ఎఫ్ కింద ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ రూ 2 లక్షల 20 వేలు ఎల్ వో సీని అందించారని కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నంకు,ఇందుకు సహకరించిన స్థానిక తాజా మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవ రెడ్డిలకు రమేశ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కేసీఆర్‌కు అండగా నిలుద్దాం



నవ తెలంగాణ- దుబ్బాక

త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు అండగా నిలబడి బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని మెదక్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ కోరారు.ఆరు గ్యారెంటీల పేరిట మోసపూరిత వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ ను,రిజర్వేషన్లు రద్దు చేస్తామంటున్న మతతత్వబీజేపీలను చిత్తుగా ఓడించాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 14 వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, వార్డు కౌన్సిలర్ ఆస యాదగిరి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-జగదేవపూర్

మండలం పరిధిలోని పీర్లపల్లి గ్రామానికి బిఆరెస్ నాయకులు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కేశిరెడ్డి రవీందర్ రెడ్డి, పీర్లపల్లి ఎంపిటిసి మహేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో సీనియర్ నాయకులు అంకిళ్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు శ్రీపతి మల్లేశం, వెంకట రాజు, ఎర్ర భిక్షపతి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మొగలి మధుసూదన్ రెడ్డి, కుర్రె మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

మండలంలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-నంగునూరు

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం ఈవీఎంలతో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేపట్టారు. మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈవీఎంలను ఉపాధి హామీ కూలీల దగ్గరకు తీసుకొని వెళ్లి ఓటు వేసే విధానం వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పట్ల చేసిన మోసాలను తెలియజేశారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేయాలని మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి హమాలి కార్మికులతో మాట్లాడి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరామని ఇంచార్జి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య తెలిపారు. గ్రామ సర్పంచ్ బిక్షపతి నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు,కుల పెద్దలు, సీనియర్ నాయకులు, విద్యార్థి విభాగం, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు జరగాలి

నవతెలంగాణ-బెజ్జంకి : ఎన్నికల సమయంలో గుండారం గ్రామం సమస్యాత్మక పోలింగ్ కేంద్రంగా నమోదైందని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను సూచించారు. సోమవారం మండల పరిధిలోని గుండారం గ్రామస్తులతో సీఐ శ్రీను ఎస్ఐ క్రిష్టారెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. ఎన్నికల రోజున ఎవరైనా సమస్యలు సృష్టించి ఎన్నికలకు అటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అబద్దాల హామీలతో గద్దెనెక్కింది కాంగ్రెస్

బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి ఆరోపణ

నవతెలంగాణ-బెజ్జంకి



ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని.. మోసపూరితమైన అబద్దాల హామీలతో గద్దెనెక్కింది కాంగ్రెస్ ప్రభుత్వమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యలయంలో మండలాధ్యక్షుడు కొలిపాక రాజు అధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ప్రధాని మోడీ, ఎంపీ బండి సంజయ్‌పై కాంగ్రెస్ నాయకుడు పోలిరెడ్డి రాజశేఖర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను బీజేపీ నాయకులు ముక్తకంఠంతో ఖండించారు. ఎంపీ బండి సంజయ్ ప్రజలను మభ్యపెట్టేల ఎలాంటి హామీలు ఇవ్వలేదని.. ఇవ్వని హామీలకు నిధులు మంజూరీ చేసిన ఘనత బండి సంజయ్‌దేనని మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో టీపీసీసీ అధ్యక్షుడి హెూదాలో బెజ్జంకి మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపుతామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చి విస్మరించారని..అబద్దాల హామీలతో పబ్బం గడుపుకోవడం కాంగ్రెస్ పార్టీ విధానమని కొలిపాక రాజు విమర్శించారు. ప్రధాని,ఎంపీపై చేసిన వాఖ్యలను రాజశేఖర్ రెడ్డి భేషరుతుగా వెనక్కి తీసుకోవాలని బీజేపీ శ్రేణులు డిమాండ్ చేశారు. పట్టణ అధ్యక్షుడు సంగ రవి, దళిత మోర్చా మండల అధ్యక్షులు వేముల శంకర్, మహిళ మోర్చా మండల నాయకురాలు బండిపల్లి సునీత, మండల నాయకులు శీలం వెంకటష్,బొనగం నరేష్ పాల్గొన్నారు.

వెంకట్రామరెడ్డి విజయం ఖాయం

నవతెలంగాణ-తొగుట

ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి ఘన విజయం ఖాయమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పను ల వద్ద కూలీలకు మజ్జిగ పంపిణీ చేసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అలివి కాని హామీలు ఇచ్చి అమలు చేయ డంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బొక్క బోర్లా పడ్డారన్నారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, గ్రామ పార్టీ అధ్య క్షులు తగరం అశోక్, నాయకులు బిక్కనూరి శ్రీశై లం, గంగి కష్ణ, నరోత్తం రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చంద్రయ్య, సంతోష్, రామస్వామి, సుతారి రాము లు, జీడిపల్లి స్వామి, యాదగిరి, మల్లేశ్, యేశ్లేం ధర్, శ్రీశైలం, కొమురయ్య, రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



నవ తెలంగాణ - కొండపాక

కుకునూరు పల్లి మండల పరిధిలోని కొనాయిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డి, ఉపేందర్ గౌడ్, సాయి రెడ్డి, అంజి గౌడ్, నరేష్ యాదవ్, దేవానందం, రమేష్ యాదవ్, రవీందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి ఋషి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ ఇంచార్జ్ బొమ్మ శ్రీరాం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో హుస్నాబాద్ బీజేపీ ఇంచార్జ్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి కండువా కప్పి ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి ఇంఛార్జి సెక్రటరీ రోహిత్ చౌదరి, సీఎం ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ పాల్గొన్నారు.

ఏఐసిసి ఇన్చార్జిని కలిసిన మంత్రి పొన్నం

ఏఐసిసి ఇంఛార్జి దీపాదాస్ మున్షిని సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన హుస్నాబాద్ బీజేపీ కంటెస్టెడ్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి తో పాటు ముఖ్య నేతలను ఏఐసిసి ఇంచార్జి దీపాదాస్ మున్షి వద్దకు తీసుకెళ్లి పరిచయం చేశారు. బొమ్మ శ్రీరాం చక్రవర్తి తో పాటు ముఖ్య నేతలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మోడీ ప్రభుత్వం చేసిందేమీ లేదు

టీపి జేఏసీ కన్వీనర్ కూరపాటి వెంకటనారాయణ

నవ తెలంగాణ - సిద్ధిపేట



పది సంవత్సరాల నుండి బీ జే పి, మోడీ ప్రభుత్వం పేదలకు చేసింది ఏమీలేదనీ టీ పి జేఏసీ కన్వీనర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో 'గత పదేండ్లుగా మోడీ ప్రభుత్వం ప్రజలకు ఏమి చేసిందో ప్రశ్నిద్దాం' అనే అంశంపై టిపి జెఎసి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సంపన్నులకు లక్షల కోట్ల రాయితీలు కల్పించి, యువతకు ఉద్యోగవకాశాలు కల్పించకుండా వారి నోట్లో మట్టి కొట్టిందన్నారు. మనమంతా మత సామరస్యానికై పాటుపడి, ఫాసిజంను ఓడించాలన్నారు. ఈ సమావేశంలో ప్రొఫేసర్ , నాయకులు సోమనారాయణ, తిరుపతి, అడ్వకేట్ బాబురావు, లక్ష్మీ నారాయణ, సత్తయ్య, జాన్ వెస్లీ, శ్రీకాంత్, ఆనందం, దుర్గరాంలు, జంగిటి నర్సింలు, బాలేశం, విజయ్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలలో రూ 14.62 లక్షల సీజ్

నవ తెలంగాణ - సిద్దిపేట



మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకొని వెళుతున్న రూ 14.62 లక్షల రూపాయలు సీజ్ చేసినట్లు వన్ టౌన్ సిఐ లక్ష్మీబాబు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రమేష్ అనే వ్యక్తి తన మోటార్ సైకిల్ లో ఎలాంటి ఆధారాలు లేకుండా రూ 8,62,000/, సిహెచ్ రాములు రూ 6 లక్షల మోటార్ వాహనంలో తీసుకెళ్తుండగా సీజ్ చేసినట్లు తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం లోక్ సభ ఎన్నికల సందర్భంగా సిద్దిపేట పట్టణంలో సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. సీజ్ చేసిన డబ్బులను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందనీ, అక్కడ డబ్బులకు సంబంధించిన ఆధారాలు చూపించుకుని డబ్బులు రిలీజ్ చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల రౌడీయిజం చేయడం సిగ్గుచేటు

నవ తెలంగాణ - మిరుదొడ్డి



దళిత నాయకులపై బిజెపి నాయకులు రౌడీయిజం చేయడం సిగ్గుచేటని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు లింగం, చార్వాక కుమార్, మాజీ ఎంపీటీసీ దొరస్వామి అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మిరుదొడ్డి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రోడ్డుపై దుమ్ము లేవకుండా నీటిని పడుతున్న ఎంపీటీసీ భర్త మల్లయ్య పై బిజెపి నాయకులు దురుసుగా మాట్లాడటంతో పాటు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. దళితులపై దాడి చేసిన బిజెపి నాయకుడు రమేష్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, స్వామి, మాజీ సర్పంచ్ రాములు, తోట కమలాకర్ రెడ్డి గొల్ల రాములు, రాజ మహేందర్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.


వివాహిత అదృశ్యం



నవతెలంగాణ-చేగుంట : వివాహిత అదృశ్యమైన సంఘటన చేగుంట మండల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అనంత సాగర్ గ్రామానికి చెందిన కోటగిరి నీలమణి (26)కి ఒక పాప, ఒక బాబు ఉన్నారు. తన భర్త కోటగిరి శంకరయ్యతో నీలమణి 28 ఏప్రిల్ ఉదయం 7 గం లకు వెల్దుర్తి మండలం రామయిపల్లి గ్రామంలోని తన తల్లిగారి ఇంటికి వెళ్ళి వస్తానని బయలుదేరింది. ఈ నెల నాలుగున ఉదయం 10 గం.లకు నీలమణి తన అత్తగారింటికి వెళుతున్నానని చెప్పి బయలుదేరి ఇంటికి చేరుకోలేదు. శంకరయ్య అన్ని చోట్ల వెతికినా నీలమణి ఆచూకీ తెలియక పోవడంతో సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శంకరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

74 మంది కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ -నంగునూరు



నంగునూరు మండలం నాగరాజు పల్లి గ్రామానికి చెందిన 74 మంది కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారని టీపీపీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి తెలిపారు. సోమవారం మండలంలోని నాగరాజు పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పెట శంకర్ ఆధ్వర్యంలో సుమారు 250 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిద్దిపేట నియోజక వర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి లు పార్టీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం హరికృష్ణ మాట్లాడారు. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించుకోవాల్సిన భాద్యత మనందరిదన్నారు. గుండెల్లి కనుకయ్య, జక్కిరెడ్డి చెంద్రారెడ్డి (పెద్ద),ఆడెపు ప్రభాకర్, ఎర్రవెళ్ళి కనుక రెడ్డి,జక్కిరెడ్డి మహిపాల్ రెడ్డి, ఆడెపు నవీన్, మహమ్మద్ రియాన్,మహమ్మద్ అజగర్, నారోజు రాజు, జక్కిరెడ్డి రాజిరెడ్డి, నర్మట చంద్రం, ఆడెపు ఆనందం, జక్కిరెడ్డి ఎల్లారెడ్డి, ఇప్పల రాజయ్య, ముక్కెర లింగం, చేర్యాల రాజు, పోలవేణి యాదగిరి, పాకాల బాబు, పాకాల బాలయ్య, నర్మెట రాజు,ముక్కెర సంపత్, పిల్లి మోహన చారి, గుండెల్లి యాదగిరి, చేర్యాల లక్ష్మణ్, ఎంపీ రాజు లతోపాటు 250 మంది కాంగ్రెస్ లో చేరారు. డీసీసీ అధికార ప్రతినిధి మార్క సతీష్ గౌడ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు మహమ్మద్ వాహబ్, మండల ఉపాధ్యక్షులు గాండ్ల రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాగు శ్రీకాంత్ యాదవ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్, కుసుంభ రాజేశం,జాప తిరుపతి,విక్రమ్ రెడ్డి అనిల్,మల్లేశం గౌడ్‌లు పాల్గొన్నారు.

బిజినెస్

ఇండియన్ బ్యాంక్ ఫలితాలు ఆకర్షణీయం

- తగ్గిన స్థూల ఎన్‌పీఏలు
- నికర లాభాల్లో 55 శాతం వృద్ధి



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని ఇండియన్ బ్యాంక్ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం 2023-24 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 55 శాతం వృద్ధితో రూ.2,247 కోట్ల నికర లాభాలు సాధించింది. బ్యాంక్ ఆదాయం పెరగడంతో పాటుగా మొండి బాకీలు తగ్గడం మెరుగైన ఫలితాలకు దోహదం చేసింది. 2022-23 ఇదే క్యూ4లో రూ.1,447 కోట్ల లాభాలను నమోదు చేసింది. ఇదే సమయంలో బ్యాంక్ మొత్తం ఆదాయం రూ.14,238 కోట్లుగా ఉండగా.. గడిచిన క్యూ4లో 19 శాతం ఎగిసి రూ.16,887 కోట్లకు చేరింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆసుతలు 3.93 శాతానికి దిగివచ్చాయి. 2023 మార్చి ముగింపు నాటికి స్థూల ఎన్‌పిఎలు 5.95 శాతంగా ఉన్నాయి. కాగా.. 0.90 శాతంగా ఉన్న నికర నిరర్థక ఆస్తులు.. 2024 మార్చి ముగింపు నాటికి 0.43 శాతానికి పరిమితమయ్యాయి. గడిచిన క్యూ4లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్‌ఐఐ) 9 శాతం పెరిగి రూ.6,015 కోట్లుగా చోటు చేసుకుంది. 2022-23 ఇదే క్యూ4లో ఎన్‌ఐఐ రూ.5,508 కోట్లుగా నమోదయ్యింది.2023-24 మొత్తం ఆర్థిక సంవత్సరంలో ఇండియన్ బ్యాంక్ నికర లాభాలు 53 శాతం వృద్ధితో రూ.8,063 కోట్లకు పెరిగాయి. 2022-23లో రూ.5,282 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.52,085 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో 22 శాతం పెరిగి రూ.63,482 కోట్లకు చేరింది. ఏడాదికేడాదితో పోల్చితే 2024 మార్చి ముగింపు నాటికి బ్యాంక్ మొత్తం డిపాజిట్లు 11 శాతం పెరిగి రూ.6,88,000 కోట్లుగా నమోదయ్యాయి. కరెంట్ ఎకౌంట్ సేవింగ్ ఎకౌంట్ (కాసా) డిపాజిట్లు 8 శాతం వృద్ధి చోటు చేసుకుంది. స్థూల రుణాలు 13 శాతం పెరిగి రూ.5,33,773 కోట్లకు చేరాయి. 2023 మార్చి ముగింపు నాటికి స్థూల రుణాలు రూ.4,73,586 కోట్లుగా నమోదయ్యాయి. సోమవారం బీఎస్‌ఈలో ఇండియన్ బ్యాంక్ షేర్ 1.93 శాతం తగ్గి రూ.533.05 వద్ద ముగిసింది.

ఆగస్టులో దేశ వ్యాప్తంగా 4జీ సేవలు

- బీఎస్ఎన్ఎల్ వెల్లడి



న్యూఢిల్లీ : ప్రభుత్వ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ వచ్చే ఆగస్ట్ నుంచి దేశ వ్యాప్తంగా 4జీ సేవలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవడానికి సిద్ధం అవుతోంది. దేశంలో 4జి, 5జి సేవల కోసం బీఎస్ఎన్ఎల్ 1.12 లక్షల టవర్లను అప్‌గ్రేడ్ చేస్తోంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 4జీ సేవల కోసం 9,000 టవర్లను ఇన్‌స్టాల్ చేసింది. పూర్తిగా స్వదేశీ సాంకేతికతను ఉపయోగించి ఈ సేవలు అందించనున్నట్లు బీఎస్ఎన్ఎల్ వర్గాలు తెలిపాయి. 700 మెగాహెర్ట్జ్ ప్రీమియం స్పెక్ట్రమ్ బ్యాండ్‌తో పాటు పైలట్ దశలో 2,100 మెగాహెర్ట్జ్ బ్యాండ్‌లో రూపొందించిన 4జీ నెట్‌వర్క్ ద్వారా సెకనుకు 40-45 ఎంబి స్పీడ్‌తో ఇంటర్నెట్ ఉంటుందని అధికారులు తెలిపారు. నెట్‌వర్క్‌ను అప్‌గ్రేడ్ చేసేందుకు ఐటీ సేవల దిగ్గజం టీసీఎస్, ప్రభుత్వ టెలికాం రీసెర్చ్ ఆర్గనైజేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. 4జీ పైలట్ ప్రాజెక్ట్ పంజాబ్‌లో చాలా బాగా పని చేస్తోందని అధికారులు అంటున్నారు. గత 4-5 ఏండ్లుగా బీఎస్ఎన్ఎల్ 4జి సామర్థ్యమున్న సిమ్‌లను మాత్రమే విక్రయిస్తోంది.

ఎన్నికల వేళ ప్రయాణాలు 47 శాతం పెరగొచ్చు

- రెడ్‌బస్ అంచనా

హైదరాబాద్ : ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల వేళ తెలుగు రాష్ట్రాల మధ్య ప్రయాణికుల సంఖ్యలో 47 శాతం పెరుగదల ఉండొచ్చని రెడ్‌బస్ అంచనా వేసింది. మే 13న ఒకే విడతలో జరగనున్న ఎన్నికల్లో తమ విలువైన ఓటుని వేసేందుకు ఓటర్లు ఇప్పటికే వారి ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారని పేర్కొంది. దీంతో తమ ప్లాట్ ఫామ్‌లో టిక్కెట్ల బుకింగ్ గణనీయంగా పెరిగిందని రెడ్ బస్ పేర్కొంది. మే 10, 11, 12 తేదీల్లో తమ సొంత ఊర్లకు వెళ్లే వారి సంఖ్య దాదాపు 47 శాతం పెరుగుదల ఉంటుందని రెడ్ బస్ అంచనా వేసింది. బస్ ఆపరేటర్లు రోజుకు 3000 కంటే ఎక్కువ సర్వీసులను నడుపుతున్నారని పేర్కొంది.

బీఎఎస్ఎఫ్ నుంచి ఎఫికాన్ కీటకనాశిని



నవతెలంగాణ : ప్రముఖ వ్యవసాయ క్రిమిసంహారకాల కంపెనీ బిఎఎస్ఎఫ్ కొత్తగా ఎఫికాన్ కీటకనాశినిని విడుదల చేసింది. దీనిని సోమవారం హైదరాబాద్‌లో బిఎఎస్ఎఫ్ అగ్రికల్చర్ సొల్యూషన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రు సిమోన్ బర్గ్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సిమేన్ మాట్లాడుతూ.. గుచ్చి తిను, రసంపీల్చు పురుగులను సమర్థవంతంగా నియంత్రించేందుకు ఎఫికాన్ మద్దతునిస్తుందన్నారు. ఎఫికాన్ కీటకనాశిని తొలిసారి 2023లో ఆస్ట్రేలియాలో అందుబాటులోకి తెచ్చామన్నారు. రైతులకు మద్దతునివ్వడానికి భూమిపై అతిపెద్ద పని అయిన కీటకాల నుంచి పంటలను రక్షించడం, ఉత్పాదకతను పెంచడమే భారీ సవాలును విజయవంతంగా ఎదుర్కొనేందుకు సహాయపడటానికి తమ నైపుణ్యాన్ని వినియోగిస్తున్నామన్నారు.

జీ మీడియా సీఈవో అభయ్‌కు ఉద్వాసన



న్యూఢిల్లీ : జీ మీడియా కార్పొరేషన్‌కు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ)గా ఉన్న అభయ్ ఓజాను ఆ సంస్థ అనూహ్యంగా తొలగించింది. మే4న జరిగిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని జీ మీడియా సోమవారం రెగ్యులేటరీ సంస్థలకు తెలిపింది. కాగా.. అభయ్ తొలగింపునకు కారణాలను వెల్లడించలేదు. 2022లో చీఫ్ బిజినెస్ ఆఫీసర్‌గా చేరిన ఓజా.. గతేడాది సిఇఒగా బాధ్యతలు స్వీకరించారు.

ఆరేండ్ల గరిష్టానికి పి నోట్స్

ముంబయి : భారత స్టాక్ మార్కెట్లలో ఫిబ్రవరి ముగింపు నాటికి పార్టిసిపేటరీ నోట్స్ (పి-నోట్స్) పెట్టుబడులు రూ.1.5 లక్షల కోట్లతో.. ఆరేండ్ల గరిష్ట స్థాయికి ఎగిశాయి. ఎలాంటి రిజిస్ట్రేషన్, గుర్తింపు లేకుండా విదేశీ ఇన్వెస్టర్లు పి-నోట్స్‌లో పెట్టుబడులు పెడతారు. జనవరి ముగింపు నాటికి రూ.1,43,011 కోట్లుగా ఉన్న పి-నోట్స్.. ఫిబ్రవరి ముగింపు నాటికి రూ.1,49,517 కోట్లకకు చేరాయని సెబీ గణంకాలు వెల్లడించాయి. 2017 జూన్‌లో రూ.1.65 లక్షల కోట్లతో గరిష్ట పెట్టుబడులు నమోదయ్యాయి.

ఫోన్‌పే 'అక్షయ తృతీయ' క్యాష్‌బ్యాక్ ఆఫర్

న్యూఢిల్లీ : ప్రముఖ ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్ ఫోన్‌పే ఈ ఏడాది అక్షయ తతీయ సందర్భంగా క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ను అందిస్తున్నట్లు తెలిపింది. మే 10న యూజర్లు ఫోన్‌పే యాప్‌లో గోల్డ్‌ను కొనుగోలు చేస్తే రూ.2000 వరకు గ్యారంటీ క్యాష్‌బ్యాక్‌ను పొందవచ్చని పేర్కొంది. ఈ ఆఫర్‌ను పొందాలంటే కనీసం రూ.1000 విలువ చేసే గోల్డ్‌ను ఆర్డర్ చేయాలని తెలిపింది. ఇది 24 క్యారెట్ డిజిటల్ గోల్డ్ కొనుగోలుపై ఒకసారి మాత్రమే వర్తిస్తుందని వెల్లడించింది.

ప్రజ్వల్ తలెత్తుకోకుండా చేయాలి

బాధితురాలి సోదరి ఆగ్రహం

బెంగళూరు : రాసలీలల ప్రజ్వల్ రేవణ్ణకు విధించే శిక్ష ఆయన్ని తలెత్తుకొని తిరగకుండా చేయాలని అత్యాచార బాధితురాలి సోదరి మాల (పేరు మార్చడం జరిగింది) అభిప్రాయపడ్డారు. జేడీఎస్ ఎంపీ, హసన్ లోక్‌సభ నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి ప్రజ్వల్ రికార్డు చేసిన మూడు వేల వీడియో క్లిప్పింగుల్లో బాధితురాలు మృదుల (పేరు మార్చడం జరిగింది) కూడా ఉన్నారు. అయితే ఆ విషయాన్ని మృదుల కుటుంబసభ్యులు గుర్తించే లోగానే రేవణ్ణ కుటుంబ సన్నిహితుడు సతీష్ బాబన్న ఆమెను కిడ్నాప్ చేసి తీసికెళ్లాడు. వీడియోల వ్యవహారాన్ని మృదుల బంధువులు, స్నేహితులు ఆమె కుమారుడి దృష్టికి తీసికెళ్లారు.



మృదుల, ఆమె భర్త ఇద్దరూ ప్రజ్వల్ తండ్రి హెచ్‌డీ రేవణ్ణ వ్యవసాయ క్షేత్రంలో పనిచేశారు. మూడు సంవత్సరాల క్రితం అక్కడ పని మానేసి గర్భిణిగా ఉన్న కుమార్తె బాగోగులు చూసుకోవడానికి మైసూరు జిల్లాలోని స్వగ్రామం వచ్చారు. 'ఆమె తనపై జరిగిన అత్యాచారం గురించి అప్పుడు కూడా ఎవరికీ చెప్పలేదు. మేము ఆమెను తిడతామేమోనని భయపడి ఉంటుంది. కానీ ఆమె అత్యాచారానికి గురైంది. ఆమె ఏ తప్పూ చేయలేదు. కానీ ప్రజలేమో ఆమెదే తప్పని అంటున్నారు. మా తప్పేమీ లేకపోయినా పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలో తెలియడం లేదు' అని మృదుల సోదరి మాల చెప్పారు.

సతీష్‌ను ఈ నెల 3న పోలీసులు అరెస్టు చేసి మృదులను కాపాడారు. ఆ మరునాడు బెంగళూరు తీసుకొచ్చారు. అదే రోజు హెచ్‌డీ రేవణ్ణను కూడా అరెస్టు చేశారు. రెండు లుక్‌అవుట్ నోటీసులు జారీ చేసినప్పటికీ ప్రజ్వల్ ఇంకా పరారీలోనే ఉన్నారు. కుటుంబసభ్యులు మృదులను చిట్టచివరి సారిగా గత నెల 24న చూశారు. సతీష్‌తో కలిసి వెళ్లిన మృదుల పోలింగ్ రోజు తిరిగి వచ్చారు. రెండు రోజుల తర్వాత సతీష్ మళ్లీ వచ్చి తనతో రావాలని మృదులను ఒత్తిడి చేశాడు. మృదులకు సంబంధించిన ఓ పోలీసు కేసుకు సంబంధించి మాట్లాడేందుకు రమ్మని హెచ్‌డీ రేవణ్ణ చెప్పారని తెలిపాడు. దీంతో ఆమె సతీష్ వెంట వెళ్లారు.



ఆ తర్వాత మృదులను కలిసేందుకు కుటుంబసభ్యులు ఎంతగానో ప్రయత్నించారు. అయితే మృదులను పోలీసులు అరెస్ట్ చేశారని, బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నామని సతీష్ వారికి చెప్పాడు. మృదులను బంధించి అత్యాచారం జరిపిన వీడియో బయటకు వచ్చిన తర్వాతే ఆమె కుమారుడికి విషయం తెలిసింది. మృదులను కిడ్నాప్ చేశారని అర్థం చేసుకున్న కుటుంబసభ్యులు ఈ నెల 2న కేఆర్ నగర పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టారు. ప్రజ్వల్ రాజకీయ ప్రత్యర్థులు ఆ వీడియోలను పెన్‌డ్రైవ్‌లలో అప్‌లోడ్ చేసి హసన్ జిల్లాలోని పార్కులు, రైల్వే స్టేషన్లు, బస్ స్టాపులు, దుకాణాల్లో పంపిణీ చేశారు. హసన్‌లో పోలింగుకు ముందు ఈ వీడియోలు వైరల్ అయ్యాయి.

మృదుల సోదరి మాలకు రేవణ్ణ, ప్రజ్వల్ గురించి పెద్దగా తెలియదు. ఆమె ఓ పండుగ కోసం గత నెల 29న స్వగ్రామానికి వచ్చారు. తమకు ఏ అవసరం వచ్చినా రేవణ్ణ భార్యను కలిసేవారమని, ఉద్యోగం ఉన్నదని సతీష్ చెప్పడంతో అంగీకరించామని అంటూ ఇలా జరుగుతుందని ఎవరు ఊహిస్తారు అని ఆవేదనతో ప్రశ్నించారు. మృదుల కుటుంబం రెండు గదులు చిన్న ఇంటిలో నివసిస్తోంది. కేసు నమోదైనప్పటి నుండి వారి ఇంటి వద్ద పోలీసులు కాపలాగా ఉన్నారు. ఇప్పుడు రేవణ్ణ కుటుంబం అంటే తామేమీ భయపడడం లేదని మృదుల బంధువులు తెలిపారు. రేవణ్ణ కుటుంబంపై మృదుల గ్రామస్తులు మండిపడుతున్నారు. తమ ఊరి పేరు నాశనం చేశాడంటూ శాపనార్థాలు పెడుతున్నారు.

తూర్పు రఫాను ఖాళీ చేయండి

- ఇజ్రాయిల్ ఆదేశాలు
- పాలస్తీనియన్లలో పెరిగిన భయాందోళనలు
- మూటా ముల్లె సర్దుకుని వీధుల్లో గుంపులు, గుంపులుగా : ప్రతిఘటనకు సిద్ధమయ్యామన్న హమాస్
- రఫాను మానవతా సంస్థలు వీడరాదని విజ్ఞప్తి
- కైరో చర్చల్లో ప్రతిష్టంభన?

గాజా, జెరూసలేం : తూర్పు రఫా నగరాన్ని ఖాళీ చేయాల్సిందిగా ఇజ్రాయిల్ మిలటరీ ఆదేశాలు జారీ చేసింది. దీంతో పది లక్షల మందికి పైగా ప్రజలు తలదాచుకుంటున్న ఈ నగరంపై పూర్తి స్థాయిలో మిలటరీ దాడి జరగబోతోందన్న భయాందోళనలు ప్రజల్లో పెరిగాయి. కాగా, రఫా నగరంపై జరిగే ఏ దాడైనా ఇజ్రాయిల్ బలగాలకు 'పిక్నిక్' లా వుండబోదని హమాస్ వ్యాఖ్యానించింది. ఏదేమైనా పాలస్తీనియన్లను రక్షించుకోవడానికి తాము పూర్తిగా సంసిద్ధంగా వున్నామని చెప్పింది. సాయుధ విభాగం అల్ కసమ్ బ్రిగేడ్ల నేతృత్వంలో వీరోచితంగా ఇజ్రాయిల్ బలగాలను ప్రతిఘటించేందుకు సమాయత్తమయ్యామని హమాస్ ప్రకటించింది. ఆదేశాలు వెలువడిన గంటల వ్యవధిలోనే వేలాదిమంది ప్రజలు మూటా ముల్లె సర్దుకుని, పిల్లలు, వృద్ధులతో సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. ముఖ్యమైన వస్తువులను తీసుకుని స్వంత వాహనాల్లో రఫా సెంట్రల్, అల్ మవసి ప్రాంతాలకు వెళుతుండడం కనిపిస్తోంది. నుస్రత్, డేర్ ఎల్ బాలాహ్ వీధుల్లో ప్రజలు గుంపులు, గుంపులుగా తరలుతున్నారు. ఎక్కడ సురక్షిత ప్రాంతం వుందో కూడా తమకు అర్ధం కావడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇజ్రాయిల్ ఆదేశాలు వెలువడిన వెంటనే అమెరికా అధ్యక్షుడు బైడెన్, నెతన్యాహుతో మాట్లాడారు. మరో ఊచకోత మొదలవబోతోందని జోర్డాన్ వ్యాఖ్యానించింది. పరిస్థితులేమీ బాగా లేవని మానవతా సాయం కార్యకర్తలు తెలిపారు. మొండిగా ముందుకు సాగుతున్న ఇజ్రాయిల్‌పై మరిన్ని ఆంక్షలు విధిస్తామని బెల్జియం ప్రకటించింది. దీనిపై కసరత్తు జరుగుతోందని తెలిపింది.

ఎవరెంత చెప్పినా వినకుండా మొండిపట్టుతో, మూర్ఖత్వంతో ఒక పద్ధతి ప్రకారం రఫాపై దాడికి ఇజ్రాయిల్ సిద్ధమవుతున్న తరుణంలో అంతర్జాతీయ సమాజం అత్యవసరంగా చర్యలు తీసుకుని ఈ నరమేథాన్ని ఆపాలని హమాస్ కోరింది. అనూహ్యమైన విపత్తు చోటు చేసుకుంటుందని హెచ్చరించింది. తూర్పు రఫాలోని కొన్ని ప్రాంతాల్లో నివసించే దాదాపు లక్ష మందిని అక్కడ నుండి తరలిపోవాల్సిందిగా ఇజ్రాయిల్ మిలటరీ ఆదేశించిన నేపథ్యంలో మహిళలు, చిన్నారులు, వృద్ధులతో సహా వందల వేల సంఖ్యలో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లనుందని పేర్కొంది. అలాగే రఫా నగరాన్ని వీడి వెళ్లవద్దని పాలస్తీనియన్ల వ్యవహారాలు చూసే ఐక్యరాజ్య సమితి శరణార్థ సంస్థ (యుఎన్ ఆర్‌డబ్ల్యుఎ)తో మానవతా సంస్థలకు హమాస్ విజ్ఞప్తి చేసింది. మరోవైపు, ఈజిప్ట్ రాజధాని కైరోలో కాల్పుల విరమణ చర్చలపై అనుమానాలు తలెత్తుతున్నాయి. రఫా తరలింపు వున్నా చర్చలు కొనసాగించాలని భావిస్తున్నట్లు హమాస్ తెలిపింది. సానుకూల ధోరణితోనే చర్చలు కొనసాగించాలనుకుంటున్నామని అబ్దుల్ లతీఫ్ మీడియాకు తెలిపారు. శాశ్వతంగా కాల్పుల విరమణ కోసం ఒప్పందం కుదుర్చుకోవడం అవసరమని హమాస్ ప్రతినిధి చెప్పారు. కాగా ఇజ్రాయిల్ కాల్పుల విరమణ ప్రతిపాదనలను బహిరంగంగానే తోసిపుచ్చుతోంది. కాగా, ఇజ్రాయిల్ వైఖరి వెంటనే తెలియరాలేదు. గత ఏడు మాసాలుగా సాగుతున్న యద్ధంలో 34,735 మంది పాలస్తీనియన్లు మరణించగా, 78,108మంది గాయపడ్డారని పాలస్తీనా అధికారులు సోమవారం తెలిపారు.

దిక్కుతోచడం లేదు

సోమవారం రఫాలో ఇజ్రాయిల్ మిలటరీ వైమానిక దాడులు జరిపిందని ప్రజలు తెలిపారు. రఫాలోని పలు ప్రాంతాలను ఖాళీ చేయాలంటే ఇజ్రాయిల్ ఆదేశించిన కొన్ని గంటల వ్యవధిలో ఈ దాడులు జరిగాయి. తరలిపోవాలని ప్రజలు ఆదేశాలు అందుకున్న ప్రాంతాలకు సమీపంలోనే ఇజ్రాయిల్ ఆర్మీ ఈ వైమానిక దాడులు చేపట్టింది.



ఈ పరిస్థితుల్లో రఫాలో చాలా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాడులు ముంచుకొస్తున్న నేపథ్యంలో ఎక్కడకు వెళ్ళాలోకూడా తెలియడం లేదని పాలస్తీనియన్లు వాపోతున్నారు. 'ఇజ్రాయిల్ ఆదేశాల నేపథ్యంలో తమకు దిక్కుతోచని పరిస్థితులు నెలకొన్నాయని ఉత్తరప్రాంతంలో తలదాచుకున్న అబూ ముహే వ్యాఖ్యానించారు. భారీగా వర్షం పడుతోంది, ఎక్కడకు వెళ్ళాలో తెలియడం లేదు. ఇలాంటి రోజొకటి వస్తుందని భయపడుతునే వున్నాను. నా కుటుంబాన్ని ఎక్కడకు తీసుకెళ్ళాలో చూడాల్సి వుంది.' అని మరో శరణార్థి అబూ రయీద్ వ్యాఖ్యానించారు.

ఆమోదయోగ్యం కాదు

రఫాను ఖాళీ చేయాలంటూ ఇజ్రాయిల్ జారీ చేసిన ఆదేశాలు ఎంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదని యురోపియన్ యూనియన్ దౌత్యవేత్త జోసెఫ్ బొరెల్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. భద్రతా మండలి ఆమోదించిన 2728 తీర్మానాన్ని ఇజ్రాయిల్ తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన కోరారు.

బ్రిటన్ వర్శిటీల్లో నిరసన శిబిరాలు

గత కొద్ది వారాలుగా అమెరికా, కెనడా, ఫ్రాన్స్ సహా పలు దేశాల్లో సాగుతున్న విద్యార్థుల నిరసన శిబిరాలు తాజాగా బ్రిటన్‌కు పాకాయి. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి వర్శిటీల్లో విద్యార్థులు పాలస్తీనా అనుకూల శిబిరాలను ఏర్పాటు చేశారు. పాల స్తీనియన్లకు సంఘీభావం తెలియచేయడమే తమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కొన్ని రోజుల పాట ఈ శిబిరాన్ని ఇలాగే కొనసాగిం చాలని భావిస్తున్నట్లు విద్యార్థులు తెఇపారు. గాజాలో మారణహోమాన్ని, వర్ణవివక్షతను తక్షణమే నిర్మూలించాలని కోరారు. ఇజ్రాయిల్ ఆక్రమణల పట్ల ఉదాసీనంగా వ్యవహరించే సంస్థలు, కంపెనీల్లో పెట్టుబడులను ఉపసంహరించుకోవాలని కోరారు. గాజాలో ఉన్నత విద్యా రంగాన్ని పాలస్తీనా నేతృత్వంలో పునర్నిర్మిస్తామని ఆక్స్‌ఫర్డ్ వర్శిటీ హామీ ఇవ్వాలని కూడా వారు కోరారు.

15న సెంథిల్ బాలాజీ బెయిల్ పిటిషన్ విచారణ

న్యూఢిల్లీ : తమిళనాడు మాజీ మంత్రి వి సెంథిల్ బాలాజీ దాఖలు చేసిన బెయిల్ పిటీషన్‌పై విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 15కు వాయిదా వేసింది. సోమవారం ఈ పిటీషన్‌ను జస్టిస్ ఎ.ఎస్. ఒకా నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. 328 రోజుల నుంచి కస్టడీలో ఉన్నానని, తనకు బెయిల్ మంజారు చేయాలని సెంథిల్ బాలాజీ ఈ పిటీషన్‌లో కోరారు. అయితే బెయిల్ మంజారు చేస్తే సాక్ష్యులను, బాధితులను సెంథిల్ బాలాజీ ప్రభావితం చేస్తారని ఇడి అభ్యంతరం వ్యక్తం చేసింది. 2014-15 మధ్య జరిగిన జాబ్ రాకెట్ స్కామ్‌లో సెంథిల్ బాలాజీని ఇడి గత ఏడాది జూన్‌లో అరెస్టు చేసింది. సెంథిల్ బాలజీ బెయిల్ పిటీషన్‌ను ఏప్రిల్ 1న మద్రాస్ హైకోర్టు తిరస్కరించింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

13లోగా నా పిటిషన్‌ను విచారించండి

- సుప్రీంను కోరిన హేమంత్ సోరెన్



న్యూఢిల్లీ : మనీ లాండరింగ్ ఆరోపణలపై తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ పెట్టుకున్న పిటిషన్‌పై అత్యవసరంగా విచారించాల్సిందిగా జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సుప్రీం కోర్టును కోరారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై .చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ ముందు సోరెన్ తరపు న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ, ఈ నెల 13న జార్ఖండ్‌లో పోలింగ్ జరగనుందని, తన పార్టీకి ప్రచారం చేసుకోవడానికి తనను అనుమతించాలని కోరారు. దీర్ఘకాలం నుండి హైకోర్టు తీర్పును పెండింగ్‌లో పెడుతోంది. ఫిబ్రవరిలో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసుకుంది. ఎంతకూ హైకోర్టుకు తీర్పును ప్రకటించకపోవడంతో చివరగా, తాత్కాలిక బెయిల్ కోసం సుప్రీం కోర్టుకు విజ్ఞప్తి చేసుకోవాల్సి వచ్చిందని సిబల్ తెలిపారు. సోరెన్ హక్కులు పూర్తిగా ఉల్లంఘించబడుతున్నాయని సిబల్ పేర్కొన్నారు. తాత్కాలిక బెయిల్‌పై పిటిషన్ మంగళవారం విచారణకు రానుందని చంద్రచూడ్ తెలియచేయగా, హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఆయన పెట్టుకున్న పిటిషన్‌ను కూడా దానితో పాటు విచారించాలని సిబల్ కోరారు. సోరెన్‌పై కేసును కొట్టివేయడానికి మే 3వ తేదీన హైకోర్టు తిరస్కరించింది. ముఖ్యమంత్రిగా రాజీనామా చేసిన వెంటనే జనవరి 31న సోరెన్‌ను అరెస్టు చేశారు.

మహారాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుపై బాంబే హైకోర్టు స్టే

ముంబయి : ఒకవేళ ప్రభుత్వ పాఠశాల ఒక కిలోమీటరు పరిధిలో ఉంటే ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం (ఆర్‌టిఇ) కింద ప్రవేశాలకు మినహాయింపు ఇస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుపై బాంబే హైకోర్టు సోమవారం స్టే విధించింది. ప్రభుత్వ ఉత్తర్వు ప్రజా ప్రయోజనాలకు సంబంధించినదని, పూర్తి విచారణ చేయాల్సిందేనని ప్రధాన న్యాయమూర్తి డికె ఉపాధ్యాయ, న్యాయమూర్తి జస్టిస్ ఆరిఫ్ డాక్టర్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఇలాంటి ఉత్తర్వులు చిన్నారులకు ఉచిత విద్యను అందించడానికి ఆటంకం కలిగిస్తాయని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఫిబ్రవరి 9న మహారాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు పిల్లల ఉచిత, నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 (దీనినే ఆర్‌టిఇ కూడా పిలుస్తారు) లోని నిబంధనలకు విరుద్ధంగా ఉందని పిటీషన్ దాఖలయింది. ఆర్‌టిఇ ప్రకారం ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతి లేదా ప్రీ-ప్రైమరీ సెక్షన్‌లో ఇబిసి, ఒబిసి చిన్నారులకు 25 శాతం సీట్లను కేటాయించాలి. వీరి ఫీజులను ప్రభుత్వం పాఠశాలలకు తిరిగి చెల్లిస్తుంది. అయితే ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలలకు ఒక కిలోమీటరు పరిధిలో ప్రభుత్వ పాఠశాల ఉంటే ఆర్‌టిఇ అమలు చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. దీనిపై విమర్శలు వెళు వెత్తుతున్నాయి.

కేజ్రీవాల్‌పై ఎన్‌ఐఏ విచారణ

- ఢిల్లీ ఎల్‌జీ సిఫారసు.



న్యూఢిల్లీ : సిఖ్స్ ఫర్ జస్టిస్' అనే ఉగ్రవాద సంస్థ నుంచి రాజకీయ విరాళాలు తీసుకున్నారనే ఆరోపణలపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై ఎన్ఐఏ విచారణ చేయాలని రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సెనా సిఫారసు చేశారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ కార్యదర్శికి సక్సెనా ఒక లేఖ రాసినట్లు లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. 1993 బాంబు పేలుళ్ల కేసు దోషి దేవేంద్ర పాల్ భుల్లార్ విడుదలకు సహకరించాలని కోరుతూ ఖలిస్తాన్ అనుకూల ఉగ్రవాద సంస్థల నుంచి 16 మిలియన్ డాలర్లను కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ స్వీకరించినట్లు తనకు ఫిర్యాదు అందినట్లు సక్సెనా లేఖలో తెలిపారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను కూడా లేఖతో సక్సెనా జత చేసినట్లు సమాచారం.కాగా, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసే విషయాన్ని పరిశీలిస్తామని సుప్రీంకోర్టు వెల్లడించిన కొన్ని రోజుల్లోనే వికె సక్సెనా ఇలాంటి లేఖ రాయడంపై అను మానాలు వ్యక్తమవుతున్నాయి. 'బిజెపి ఆదేశాలతో కేజ్రీవాల్‌పై ఇది మరొక కుట్ర'గా ఆప్ విమర్శించింది. ఢిల్లీలో మొత్తం ఏడు లోక్‌సభ స్థానాల్లోనూ ఓటమి చెందుతామనే భయంతోనే బిజెపి ఇలాంటి కుట్రలకు పాల్పడు తుందని ఆప్ నాయకులు, ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ విమర్శించారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని జేపీ నడ్డా, అమిత్ మాలవియా, విజయేంద్రపై కేసు

బెంగళూరు : ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారనే ఆరోపణలతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, పార్టీ ఐటి సెల్ అధ్యక్షులు అమిత్ మాలవియా, పార్టీ కర్నాటక అధ్యక్షులు బివై విజయేంద్రపై బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేశారు. కర్నాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు సోమవారం తెలిపారు. ఒక సోషల్ మీడియా పోస్టులో ఒక అభ్యర్థికి ఓటు వేయవద్దని ఎస్‌సీ, ఎస్‌టీ ప్రజలను బిజెపి నాయకులు బెదిరింపులకు గురి చేశారని కేపీసీసీ ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మేరకు ఐపిసిలో ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 505 (2) ప్రకారం కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. కర్నాటక బీజేపీ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేసిన వీడియోను కూడా ఫిర్యాదులో కాంగ్రెస్ జత చేసింది. బీజేపీ పోస్టు చేసిన వీడియో ఉద్దేశపూర్వకంగా అల్లర్లను రెచ్చగొట్టడం, వివిధ మతాల మధ్య శత్రుత్వాన్ని పెంపొందించడం, ఒక నిర్దిష్ట అభ్యర్థికి ఓటు వేయవద్దని ఎస్‌సి, ఎస్‌టిలను బెదిరించడం, ప్రజల మధ్య సామరస్యాన్ని విఘాతం కలిగించేదిగా ఉందని కాంగ్రెస్ తన ఫిర్యాదులో పేర్కొంది.

హేయమైన చర్య ... కఠిన చర్యలు తీసుకోవాలి

- కోరుట్ల ప్రభుత్వాస్పత్రి ఘటనపై వైద్య, నర్సింగ్ సంఘాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కోరుట్ల ప్రభుత్వాస్పత్రిలో వైద్యులు, వైద్య సిబ్బందిపై రోగి బంధువులు దాడి చేసి, డీజిల్ పోసి హత్యా ప్రయత్నం చేయడం హేయమైన చర్య అని పలు వైద్య, నర్సింగ్ సంఘాలు ఖండించాయి. ఈ మేరకు సోమవారం తెలంగాణ నర్సెస్ అసోసియేషన్, తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసి యేషన్ (టీ-జూడా), హెల్త్ కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ (హెచ్ఆర్‌డీఏ) వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశాయి. దాడి చేసిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలనీ టీ జూడా డిమాండ్ చేసింది. ఇలాంటి ఘట నలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని హెచ్ఆర్‌డీఏ కోరింది. ఇలాంటి ఘటనలతో వైద్యులు, వైద్య సిబ్బంది ఆత్మస్థైర్యం దెబ్బతిం టున్నదని తెలంగాణ నర్సెస్ అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది.

ఓరా అద్భుతమైన డైమండ్ జ్యువెలరీ కలెక్షన్‌తో ఈ అక్షయ తృతీయకు శ్రేయస్సును, సౌందర్యాన్ని పొందండి

ఉత్తరాఖండ్ దావానలంపై 8న సుప్రీం అత్యవసర విచారణ

న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్ దావానలంపై దాఖలైన పిటిషన్లను 8వ తేదీన అత్యవసరంగా విచారించేందుకు సుప్రీంకోర్టు సోమవారం అంగీకరించింది. ఈ దావానలం సంఘటనల్లో 90శాతం ఉద్దేశ్యపూర్వకంగా చోటు చేసుకున్నవేనని పిటిషనర్లు పేర్కొంటున్నారు. ఉత్తరాఖండ్‌లో దావానలం సంఘటనలపై విచారణలు సుప్రీం కోర్టులో ఏళ్ళతరబడి పెండింగ్‌లో వుంటున్నాయని పిటిషన్లు పేర్కొన్నాయి. అమికస్ క్యూరీ, న్యాయవాది కె.పరమేశ్వర్‌కు విషయం తెలియ చేయాల్సిందిగా సీనియర్ న్యాయవాది రాజీవ్ దత్తాతో సహా పిటిషనర్లను జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఆదేశించింది. విచారణ సమయంలో ఆయన స్వయంగా హాజరవుతారని ఉత్తరాఖండ్ ప్రభుత్వం తరపున డిప్యూటీ అడ్వకేట్ జనరల్ తెలియచేశారు. తదుపరి విచారణ సమయానికల్లా స్టేటస్ రిపోర్ట్‌ను దాఖలు చేసేందుకు అనుమతి కోరారు. పరిస్థితి చాలా దారుణంగా, దిగ్భ్రాంతికరంగా వుంది. మొత్తంగా ఆ ప్రాంతాల్లో కార్బన్ డయాక్సైడ్ బాగా నెలకొందన్నారు. వాస్తవానికి జాతీయ హరిత ట్రిబ్యునల్‌కు ప్రభుత్వం నివేదికను అందచేసిందని చెప్పారు. మంటలు రేగిన సంఘటనలు తగ్గుతున్నాయని ట్రిబ్యు నల్ తెలిపిందన్నారు. తదుపరి విచారణ సమయంలో అమికస్ క్యూరీ, కేంద్ర సాధికార కమిటీని కూడా తీసుకురావాల్సి వుంటుందని జస్టిస్ గవాయ్ పేర్కొ న్నారు. గత ఆరు మాసాల్లో 900కి పైగా కార్చిచ్చు సంఘటనలు చోటు చేసుకు న్నాయి. మొత్తంగా 1100 హెక్టార్ల అటవీ భూములు తగలబడ్డాయి. వీటిలో 351 కేసులు మనుష్యుల వల్ల జరిగినవేనని వార్తా కథనాలు తెలుపు తున్నాయి. పదే పదే కార్చిచ్చు రగులుతున్నా నిర్లక్ష్యం, నిష్క్రియాపరత్వం, పట్టి పట్టని ధోరణి, సంసిద్ధత కొరవడడం వంటి కారణాలతో అడవులకు తీరని నష్టం జరుగుతోందని పిటిషన్‌దారులు పేర్కొంటున్నారు. దీనివల్ల వన్యప్రాణి సంరక్షణ ప్రమాదంలో పడుతోందన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యేకు ఎదురు దెబ్బ

- పినరయి విజయన్, ఆయన కుమార్తెపై విచారణ జరపాలన్న పిటిషన్ తోసిపుచ్చిన విజిలెన్స్ కోర్టు

తిరువనంతపురం : కాంగ్రెస్ ఎమ్మెల్యే మాథ్యూ కుజల్నాదన్‌కు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఆయన కుమార్తె టి.వీణలపై విచారణ జరపాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను విజిలెన్స్ కోర్టు తోసిపుచ్చింది. ఎగ్జాలాజిక్ సొల్యూషన్స్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీకి సంబంధించి తాను చేసిన ఆరోపణలపై విజిలెన్స్ కోర్టు ప్రత్యక్ష విచారణ జరపాలని కుజల్నాదన్‌తో సహా పలువురు కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇందుకోసం పెద్ద ఎత్తున పన్నిన కుట్రలో భాగంగా ఈ పిటిషన్ నమోదైంది. అయితే కోర్టు ఎన్నిసార్లు ప్రశ్నించినప్పటికీ కుజల్నాదన్ అవసరమైన సాక్ష్యాధారాలు అందచేయడంలో విఫలమయ్యారు. యుడిఎఫ్ అనుకూల మీడియా సాయంతో పదే పదే నిరాధార ఆరోపణలు చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించడానికి కుజల్నాదన్ ప్రయత్నించారు. కానీ విజిలెన్స్ కోర్టు తీర్పుతో ఎదురు దెబ్బ తగిలింది. ముఖ్యమంత్రిపై, ఆయన





కుమార్తెపై దాఖలైన పిటిషన్‌ను పరిశీలిస్తూ కోర్టు, సాక్ష్యాధారాలను సమర్పించాల్సిందిగా పిటిషనర్‌ను పలుసార్లు కోరింది. అయితే పిటిషన్‌ను పున: విచారణ చేయాలంటూ ఆయ కొత్తగా డిమాండ్ చేశారు. దాన్ని కూడా కోర్టు తిరస్కరిస్తూ, ఏ సాక్ష్యాధారాలు లేకుండా కోర్టుకు ఎలా వచ్చారని పిటిషనర్‌ను ప్రశ్నించింది. మైనింగ్ కంపెనీ సీఎంఆర్ఎల్ చేసిన అన్ని డిమాండ్లను కూడా రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించిందని కోర్టు తెలియచేసింది.